జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన


NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 269 విశాఖపట్నం | మంగళవారం 14 జూన్ 2022 | 8 పేజీలు | వెల : 5.00




# మద్యమే ఆదాయం..!

విజయవాడ, జూన్ 13, :వెయ్యి అంటాం.. అన్నీ చేస్తామా.. అవసరార్థం ఏదో అంటాం.. అపరాధం శమించుగాక అనీ మళ్లీ అదే మాట వెనక్కి తీసుకుంటాం.. చేయకూడదా.. అర్థంచేసు కోరూ..!! వెనకటికి ఒక స్వాము లారు ఈ ఏడాది కొంప కూలేట్టు వర్షాలు పడతాయన్నారు. తీరా చూస్తే పడలేదు. తర్వాత ఆయనే దేవుడు శపించాడని చెప్పి పారిపోయాడు!ఇలా జరుగుతుంటా యి. కాదన్నది, ఇప్పుడు అవసరమ యింది జగన్ ప్రభుత్వానికి. తప్పే ముంది అంటే తప్పేమరి! మద్యం మత్తులో అన్యాయాలు జరుగుతు న్నాయి. సమాజంలో దారుణాలు జరుగు తున్నాయని ప్రభుత్వం భావించి మద్యం నిషేధించడానికి దీప ప్రమాణం చేసి కంకణం కట్టుకున్నారు. అప్పుడు అది తప్పనిసరి. అసలు ప్రభుత్వానికి మద్యం అమ్మకాలే కోట్లలో డబ్బు కుమ్మరిస్తుందన్నది తెలిసినదే. కాబోతే రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కంటే కోట్లు ప్రధానం కాదనుకున్నవారు నిషేధాన్ని గురించి భారీ ప్రచారాలు చేసేరు.కొంత సమయం గడిచేక ఒర్నాయనో, అదే మంచి రూటు అనిపించి వుండవచ్చు. ప్రభుత్వం మద్యం అమ్మకాలను కట్టుదిట్టంగా అమలుచేయడానికి సంకల్పిం చింది. ఎక్కడపడితే అక్కడ కాకుం డా దానికీ ఓ లెక్క వుండాలన్నది. అందుకే దుకాణాల దగ్గర గొడవలు కాకుండా ఒక పద్ధతి ప్రకారం అమ్మకాలు జరగాలని కాపాలా దారులను ఏర్పాటు చేసింది. వారిలో దురదృష్టవశాత్తూ కొందరు టీచర్లూ పహారా పనుల్లో వుండడం విపక్షాల కంటపడి ఆ సంగతి రచ్చకెక్కింది. కరోనా కారణంగా అన్ని రంగాలు దాదాపు కుదేలయ్యాయి. ఆదాయమార్గాలు దాదాపు మూసుకుపోయాయి. అప్పులు చేయాల్సిన పరిస్థితులు తలెత్తాయి. అప్పులతోనే కాపురం కొనసాగించడమూ కష్టమే. ఎన్నాళ్లిలా సాగుతుంది పాలన. అందుకే మద్యానికి మళ్లీ పొర్లే అవకాశం ఇచ్చేరు. వేల కోట్లు వచ్చిపడే వీలున్నదాన్ని కాదు పొమ్మంటే అనలుకే ఎసరు అవుతుంది.అందుకే ఓకే అనేసేరు. మరి గత ప్రమాణాలు, బోధల మాటేమిటని అడిగినా సమా ధానం చెప్పే స్థితిలో ప్రభుత్వం లేదు. ధనార్జన అవసరం. అందుకోసం గతంలో చెప్పిన మాటలు నీటి మూటలుగానే మారిపోవడం చేసి చూపారు. పరిస్థితులు ఒకేలా వుండాలని లేదు. వుంటాయను కోవడం, తన మాటను తానే వెనక్కు తీసుకోవాల్సి వస్తుందా అని అనుకోవడమే భ్రమ. ఒక్కోసారి పరిస్థితుల ప్రభావంతో మాటలు చేతలు వెనక్కి తీసుకోవాల్సి వస్తుంది మరి! అదే ఇప్పుడు జగన్ కూడా చేసేడు. నాలుకను ఎలాగయినా మడతబెట్టవచ్చు. గతంలో చంద్రబాబు నాయుడు అమరావతి అభివృద్ధి కార్పోరేషన్ బాండ్లు అమ్మి రెండువేల కోట్లు అభివృద్ధి కోసం అప్పు తెచ్చారు. ఇప్పుడు జగన్ సర్కార్ బేవరేజ్ కార్పొరేషన్ బాండ్లు అమ్మి ఎని మిదివేల కోట్లు అప్పు తెచ్చుకుంది. పరిస్థితులు చేజారిపోతుంటే మరి హొంట్లో హొణుకు వస్తుందిగదా! ప్రగల్భాలకి ఇపుడు ఆస్కారం లేదు. అందుకే మద్యనిషేధానికి బ్రేక వేస్తూ ఇది తాత్కాలికం, పాక్షికం అంటూనే ఏపీ లిక్కర్ బాండ్లపై 9.62 శాతం వడ్డీకి 8 వేలకోట్లు అప్పు తెచ్చింది. ఇండియా రేటింగ్స్ సంస్థ బేవరేజెస్ కార్పోరేషన్‌కు ఏఏ రేటింగ్ ఇవ్వడం చిత్రం. ఎందుకంటే మద్యం విధానం మార్చబోమని దీప ప్రమాణం చేసిన తర్వాతనే ఈ రేటింగ్ రావడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అందుకు ఎవరికి ఎంత ముట్టచెప్పారన్నది తేలాల్సిన ప్రశ్న.

# ఆరోగ్య శ్రీ పరిధిలోకి మరిన్ని వైద్య చికిత్సలు



అమరావతి: వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కోవిడ్ పరిస్థితులు, ఆరోగ్యశ్రీ, దాని కింద కార్యక్రమాలు, వైద్య ఆరోగ్యశాఖలో నాడు – నేడు కింద చేపడుతున్న పనులు, కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం, క్యాన్సర్ కేర్ తదితర అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏ తరహా ప్రసవం జరిగినా తల్లికి రూ.5వేలు ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ఆరోగ్య ఆసరా కింద తల్లికి రూ.5వేలు, సహజ ప్రసవం జరిగినా, సిజేరియన్ జరిగినా రూ.5వేలు, గతంలో సిజేరియన్ జరిగితే రూ.3వేలు కాగా, దీన్ని రూ.5వేలకు పెంచాలి. సహజ ప్రసవం అయినా, సిజేరియన్ అయినా తల్లీబిడ్డల సంరక్షణ ముఖ్యం కాబట్టి, ఒకే మొత్తాన్ని ఇవ్వాలి. సహజ ప్రసవాలను పెంచడంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి. సహజ ప్రసవంపై అవగాహన, చైతన్యం నింపాల్సిన బాధ్యత వైద్యులదే.

**ఆరోగ్య శ్రీ పరిధిలోకి మరిన్ని వైద్య చికిత్సలు..**

సమీక్ష సందర్భంగా ఆరోగ్యశ్రీ కింద అందుతున్న వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం చేస్తున్న ఖర్చును అధికారులు వివరించారు. ఆరోగ్యశ్రీలో 2,446 ప్రొసీజర్లు కవర్ అవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో దీనిపై నిరంతర అధ్యయనం చేయాలని, అవసరాల మేరకు మరింత మంచి చేయడానికి ప్రొసీజర్ల సంఖ్యను పెంచాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. కాగా, ఇప్పటికే దీనికి సంబంధించిన కసరత్తు ప్రారంభించామని అధికారులు తెలిపారు. వైద్యులు, వైద్య సంఘా లతో చర్చిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో వారం రోజుల్లో దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్.. అధికారులను ఆదేశించారు.

# ఢిల్లీలో టెన్షన్.. టెన్షన్..

## కాంగ్రెస్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధింపు



ఢిల్లీ:దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నేడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కార్యాలయానికి హాజరుకానున్న నేపథ్యంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీ ఈడీ ఎదుట హాజరవుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వద్ద భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. వందల సంఖ్యలో పోలీసులు అక్కడి చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు.. 'నేను సావర్కర్‌ని కాదు, రాహుల్ గాంధీని' అంటూ నినాదాలు చేశారు. కాగా, రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి దర్యాప్తు సంస్థ కార్యాలయం వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లాలని నిర్ణయించారు. దీంతో, ఢిల్లీ పోలీసులు అక్బర్ రోడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద 144 సెక్షన్‌ను విధించారు. అయితే రాజధానిలో మతపరమైన ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఢిల్లీ పోలీసులు ర్యాలీకి అనుమతించలేదు. దీంతో నిరసరకారులు పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లే దారిలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను, బారికేడ్లను ఏర్పాటు చేశారు. బుల్డోజర్లు ఒక్కటే మిస్ అయ్యాయని సెటైరికల్ కామెంట్స్ చేశారు. మైనారిటీ మతాన్ని ఆచరించే వ్యక్తులను, ఇండ్లను ధ్వంసం చేసే పనిలో బుల్డోజర్లు బిజీగా ఉండి ఉంటాయని ఘాటుగా స్పందించారు. కాగా, నుపూర్ శర్మ.. మహ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జూన్ 10న ప్రయాగ్‌రాజ్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నిరసనకు కారణమైన ప్రధాన వ్యక్తి ఇంటిని ప్రయాగరాజ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీడీఏ) కూల్చివేసిన నేపథ్యంలో కార్తీ చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక, రాహుల్ గాంధీపై ఆరోపణల నేపథ్యంలో మధ్యప్రదేశ్, అసోం, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసనలు తెలిపారు. మరోవైపు.. ఇదే కేసులో జూన్ 23న విచారణకు హాజరు కావాలని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి కూడా ఈడీ సమన్లు జారీ చేసింది.



## ప్రభుత్వ సలహాదారు సజ్జల పదవీకాలం పొడిగింపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డి పదవీ కాలం ఏడాదిపాటు పొడిగించింది ప్రభుత్వం. సజ్జలతో పాటు ప్రభుత్వ సలహాదారు (కమ్యూనికేషన్)గా ఉన్న జీవీడీ కృష్ణ మోహన్ పదవి కాలాన్ని మరో ఏడాది పొడిగించారు.

(మిగతా 2లో..)

## ఈడీ అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకే కాంగ్రెస్ ఆందోళనల కుట్ర: స్మృతీ ఇరానీ




న్యూఢిల్లీ: ఈడీ విచారణకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో రాహుల్‌ను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్‌కు మద్దతుగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసనలు చేపట్టింది.కేంద్రం కక్ష సాధిస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే కాంగ్రెస్ చేపట్టిన నిరసనలను బీజేపీ తప్పుపట్టింది.అక్రమాలపై విచారణ జరిపితే ఎందుకు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రశ్నించారు. ఈడీ అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకే కాంగ్రెస్ ఆందోళనలు చేపట్టిందని, ఇది ముమ్మాటికీ కుట్రే అని ఆమె మండిపడ్డారు. గాంధీ ఆస్తులను రక్షించేందుకు కాంగ్రెస్ ఆందోళనలకు పిలుపునిచ్చిందని విమర్శించారు. జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన వ్యక్తి కేంద్ర దర్యాప్తు సంస్థలపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబం అవినీతికి కాంగ్రెస్ శ్రేణులు మద్దతు తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, అందులో రాహుల్ గాంధీ కూడా ఒకరని నొక్కి చెప్పారు.

# దేవాదాయ ఆస్తులు, విగ్రహాలకు రక్షణ లేదు..

## వైసీపీ హయాంలో అంతా దోపిడే: లోకేశ్



అమరావతి, : ప్రకాశం జిల్లాలో వైకాపా నేత నివాసంలో రూ. 25 కోట్ల మరకత విగ్రహం బయటపడిన అంశంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు. వైకాపా నేతలు ఊర్ల మేద పడుతూ గుడి, గుడిలో లింగాన్ని దోచుకుంటున్నారని సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు వెంకటేశ్వరరెడ్డి ఇంట్లో అంత విలువైన విగ్రహం బయటపడిందంటే ఇక మిగిలిన ఆ పార్టీ నేతల ఇళ్లల్లో ఇంకెన్ని పురాతన విగ్రహాలు ఉన్నాయో అని వ్యాఖ్యానించారు.దేవాలయాల్లో నగలు, విగ్రహాలు వైకాపా నేతలు ఎత్తుకుపోతున్నార న్న అనుమానాలు భక్తుల్లో ఉన్నాయని అన్నారు. అంతర్వేది రథం దగ్ధం, దుర్గమ్మ వెండి సింహాలు మాయం, రామతీర్థం ఘటనలో ఇంత వరకు నిందితులు దొరకకపోగా ఇలా వెంకటేశ్వరరెడ్డి లాంటి వైకాపా నేతల దగ్గర విగ్రహాలు దొరుకుతున్నాయని లోకేష్ మండిపడ్డారు. దేవాలయాల ఆస్తులకు, దేవతల విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని దేవాలయాల్లో తక్షణమే కేంద్ర బృం దాలు లేదా న్యాయ బృందాల పర్యవేక్షణలో ఆడిట్ నిర్వహించాలని లోకేష్ డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# కొరకరాని కొయ్యను తెచ్చుకున్న జగన్ సర్కార్

చిలకలూరిపేట 13-జూన్(ప్రజా పలన ప్రతినిధి) : అనవసరంగా కొరకరాని కొయ్యను తెచ్చుకున్నామనే ఆవేదన జగన్ ప్రభుత్వంలో ఉంది. ఏం చేద్దామన్నా నిబంధనలు ప్రభుత్వ చేతులు కట్టేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అతన్ని భరించడం తప్ప, చేయగలిగేదేమీ లేదనే నిరాశనిస్పృహలో ప్రభుత్వం ఉంది. తనకు రాజ్యాంగం అండగా ఉందని, ఎవరూ ఏమీ చేయలేరనే భరోసాతో ఆయన చెలరేగిపోతున్నారు. ప్రభుత్వానికి నేరుగానే సవాల్ విసురుతున్నారు. జగన్ ప్రభుత్వాన్ని ముప్పుతిప్పలు పెడుతున్న ఆయనే ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్. ఎన్నికల కమిషనర్‌గా నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ను రాత్రికి రాత్రే తొలగించిన జగన్ ప్రభుత్వానికి, తానే నియమించిన వ్యక్తి ఎదురు తిరుగుతారని కలలో కూడా ఊహించలేదు. (నిమ్మగడ్డ కోర్టుకెళ్లి తిరిగి ఆ పదవిలో కొనసాగారు) తిరిగి అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రభుత్వాన్ని నిమ్మగడ్డ ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవు. విక్టర్ ప్రసాద్ మాత్రం ప్రభుత్వానికి చుక్కలు



చూపుతున్నారు. ఇదంతా పైకి పెద్దగా కనిపించలేదు. తాజాగా విక్టర్ ప్రసాద్ ఏపీ ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారు. తనను కెలికితే 'మరో అమలాపురం' సృష్టిస్తా!' అని తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని ప్రదర్శించారు. లింకా ఆయన సొంత ప్రభుత్వంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడులో తమిళనాడు నేత తిరుమాళవన్‌తో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో విక్టర్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన 41సీని రద్దు చేయాలని పోరాడుతున్నట్టు చెప్పారు. ఈ పోరాటంలో తనకు ఎమ్మెల్యేలు, ఎంపీలు అడ్డు తగులుతున్నారన్నారు. అంతటితో ఆయన ఆగలేదు. ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి నుంచి తనను తప్పించాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ పదవి దీంతో సమానమంటూ వెంట్రుకలను చూపి, పరోక్షంగా అధికార పార్టీకి, ప్రభుత్వానికి హెచ్చరిక పంపారు. తాను ఎవరికీ భయపడనని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీలకు న్యాయం చేసేందుకు ఎలాంటి వారిపైనైనా పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ఎలాంటి వారిపైనైనా అంటే సీఎం మొదలుకుని, మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలను దృష్టిలో పెట్టుకుని ఘాటు వ్యాఖ్యలు చేశారనే చర్చకు తెరలేచింది. మాజీ మంత్రి పేర్ని నాని సిఫార్సుతో ప్రభుత్వం ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా విక్టర్ ప్రసాద్‌ను నియమించింది. ఇది రాజ్యాంగ పదవి. దీంతో పదవి నుంచి తొలగించే అధికారం ప్రభుత్వానికి వుండదు. దళితుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తే ఫర్వాలేదని, విక్టర్ ప్రసాద్ పరిధి దాటి మాట తూలుతున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన నేతలు, ఉన్నతాధికారుల నుంచి విక్టర్ ప్రసాద్‌పై ఫిర్యాదులు వెళుతున్నట్టు సమాచారం. కాస్త చూసుకుని వెళ్లవయ్యా అని నాని చెబుతున్నా, విక్టర్ పెడచెవిన పెడుతున్నారని సమాచారం. పదవి నుంచి తనను తప్పించాలని బహిరంగంగా విక్టర్ ప్రకటించారంటే, అంతర్గతంగా ఏ స్థాయిలో సంఘర్షణ జరుగుతుంటుందో అర్థం చేసుకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఆయన్ను తప్పించాలని ఎవరు ప్రయత్నిస్తారు? ప్రధాన ప్రతిపక్షం టీడీపీ అసలు ఆ మాటే ఎత్తదు. పైగా విక్టర్ ప్రసాద్ లాంటి వాళ్లు వుండాలని కోరుకుంటుంది. ఇక ఆ అవసరం ఎవరికి ఉందంటే అధికార పక్షానికే అని జవాబు వస్తోంది. తనను తప్పించాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఒత్తిడితో విక్టర్ ప్రసాద్ చెలరేగిపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కానీ దళితుల కోసం విక్టర్ ప్రసాద్ పని చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన నిజాయతీని ఎవరూ శంకించలేరు. అయితే వివాదమంతా రాజకీయ పరమైందే. ప్రభుత్వంపై విక్టర్ ప్రసాద్ నివురుగప్పిన నిప్పులా ఉన్నారు. ఏదో ఒకరోజు ఆయన ప్రభుత్వంపై మరింత నేరుగా విమర్శలు గుప్పించే అవకాశం ఉంది. చివరికి ఈ వ్యవహారం ఎక్కడికి దారి తీస్తుందో!

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లలకు వృద్ధులకు అన్నదానం కార్యక్రమం



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి : రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు అమరు వాణి గారి కుమారుడు వెంకట సాయి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో ఉన్న చిన్నారులకు వృద్ధులకు మధ్యాహ్నం పూట వారి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కెనాల్ కాలువ మాజీ డైరెక్టర్ అంకాల ప్రభుదాస్ మండల్ పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వర్ల శ్రీనివాసరావు అనుపాలెం సొసైటీ మాజీ డైరెక్టర్ అంచులశీను ఆశ్రమం నిర్వాహకులు గరికపాటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ మూడేళ్ల పాలనలో రాష్ట్రం రావణకాష్టం



భీమవరం, జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వ మూడేళ్ళ పాలనలో రాష్ట్రం రావణకాష్టంగా మారిందని తెలుగు దేశంపార్టీ పశ్చిమ గోదావరిజిల్లా అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి విమర్శించారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో క్విట్ జగన్ సేవ్ ఆంధ్రప్రదేశ్ పుస్తకాన్ని విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ప్రతిపక్ష నేతలను క్రూరంగా హత్య చేస్తున్నారని వైసీపీ నేతల ల్యాండ్, వైన్, మైన్, డ్రగ్ మాఫియాలను ప్రశ్నిస్తున్నందుకే 91 మంది టిడిపి కార్యకర్తలను హతమార్చారని ఆమె అన్నారు. రాష్ట్రం మొత్తం మీద రైతుల ఆత్మహత్యలు, గ్యాస్ లీక్, పడవ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కరోనా మరణాలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలతో రాష్ట్రంలో ఫ్యాక్షనిస్ట్ పాలన నడుస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిపథంలో నడిచేదని మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్ అన్న క్యాంటీన్లు మూసివేసి చంద్రన్నబీమా, చంద్రన్న పెళ్లికానుక, రంజాన్, క్రిస్మస్, సంక్రాంతి పండుగలకు ఇచ్చే సరుకులను రద్దుచేసి ప్రజలకు సంతోషం లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే జగన్ను ఇంటికి పంపి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఓటరు సిద్ధంగా ఉండాలని తోట సీతారామలక్ష్మి పిలుపునిచ్చారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టిన సిఐ కనకారావు



నందిగామ జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి జాతీయ రహదారులపై తరచూ ఏదో కారణాలతో రోడ్డు ప్రమా దాలు జరుగుతూనే ఉన్నాయి. బైపాస్ రోడ్డు అంబారుపేట సర్కిల్ వద్ద రోడ్డుపై అడ్డుగా ఉన్న మట్టిని డోజర్ తోరోడ్డు ప్రమాదాలు జరగకుండా సిఐ కనకారా వు దగ్గర ఉండి తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ పని పోలీసులు కాకపోయినా గొప్ప మనసుతో ప్ర మాదాలు నివారించాలని ఉద్దేశంతో సిఐ కనకారావు ఈ కార్యక్రమం చేపట్టారు వాస్తవంగా టోల్ గేట్ వారు లేదా రహదారి సిబ్బంది ఇలాంటి కార్యక్రమాన్ని చేయ వలసి ఉంటుంది. ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హ ర్షా తిరేకాలు వ్యక్తం చేశారు .

## హర్షవర్ధన్ వర్మకు కలెక్టర్ అభినందనలు



భీమవరం, జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) :విలువిద్య (ఆర్చరీ)లో జాతీయ స్థాయిలో రెండు బంగారు, ఒక వెండితో కలిపి మొత్తం మూడు పథకాలు సాధించి ప్రథమస్థానంలో నిలిచిన అల్లూరి హర్షవర్ధన్ వర్మను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అభినందించి ఆశీర్వదించారు. స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయంలో సోమవారం అల్లూరి హర్షవర్ధన్ వర్మ, కుటుంబ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ బాల్యం నుండి బాలలకు వివిధ అంశాలపై శిక్షణ అందిస్తే వారు ఆయా అంశాలలో నైపుణ్యత సాధిస్తారని హర్షవర్ధన్ వర్మ పట్టుదల, సాధన ఇందుకు నిదర్శనమన్నారు. ప్రస్తుత విద్యార్థిని, విద్యార్థులకు నైపుణ్యత కలిగినటువంటి అంశాలపై తల్లిదండ్రులు శిక్షణ అందించి ప్రోత్సహించాలని అప్పుడే వారి ప్రతిభ తెలుస్తుందని ఆమె తెలిపారు. అల్లూరి హర్షవర్ధన్ వర్మకు జిల్లా కలెక్టరు శాలువా కప్పి చిన్నారిని, వారి కుంటంబ సభ్యులను అభినందించారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఎన్.టి.పి.సి జాతీయస్థాయి విల్లువిద్యలో, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాజమండ్రిలో నిర్వహించిన పోటీలలో హర్షవర్ధన్ వర్మ అండర్ 9 విభాగంలో ఒలింపిక్ రౌండులో గోల్డ్ మెడల్, వ్యక్తిగత విభాగంలో సిల్వర్ మెడల్, ఆంధ్రప్రదేశ్ టీమునుండి గోల్డ్ మెడల్స్ సాధించారని జిల్లా కలెక్టరుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేత తల్లిదండ్రులు జగదీశ్ వర్మ దంపతులు మరియు తాత అల్లూరి శ్రీనివాస్ రాజు , లయన్స్ క్లబ్ నాయకులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, లయన్స్ క్లబ్ కార్యదర్శి నరహరిశెట్టి కృష్ణ , పి.వి.టి సూర్యనారాయణ రాజు , కడలి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నందిగామ మండల పరిధిలోని అభివృద్ధి పనులు మరియు పెండింగ్ పనుల పై చర్చించారు , అనంతరం మండల పరిధిలో గ్రామ సచివాలయాలు -రైతు భరోసా కేంద్రాలు -వైయ స్సార్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణ పనులపై చర్చించారు , మండల పరిధిలోని గ్రామాలలో జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణాలపై అధికారులు -స్థానిక ప్రజా ప్రతిని ధులను సమన్వయంతో కలిసి పనిచేసి లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునే విధంగా తోడ్పాటు అందించాలని సూచించారు , మండల పరిధిలోని గ్రామాలలో అభి వృద్ధి చేయాల్సిన డొంక రోడ్ల కు సంబంధించిన ప్రతి పాదనలు సిద్ధం చేయాలని సూచించారు , గ్రామాల లో తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు ఈ కా ర్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు ,జడ్పిటిసి, ఎం పీడీవో, ఎమ్మార్వో , హౌసింగ్ అధికారులు , పలు గ్రా మాల సర్పంచులు ,ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



నందిగామ జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వాటిని పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఆ ర్డీవో కార్యాలయం ముందు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ పట్టణ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూగత 18 సం వత్సరాల నుండి నివాసం ఉంటున్న 18వ వార్డు ప్రజ లకు ఇళ్లస్థలాలు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. ప్రభుత్వ పాఠశాల నిర్మాణం కొరకు గతంలోని స్థ లం కేటాయించారు. అక్కడ స్థలం ప్రభుత్వ పాఠశాల మాత్రం ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. దీనివల్ల 18వ వార్డు కొత్త కాలనీ నుండి సుమారు 600 మంది స్కూలు పిల్లలు నందిగామ టౌన్ లోకి రావాల్సి వ స్తుంది. దీని వల్ల తల్లిదండ్రులకు అదనపు భారం ప డుతోంది చార్జీలు ఒక్కో విద్యార్థికి రోజుకు 30 రూపా యలు ఖర్చు అవుతున్నాయి. నేషనల్ హైవే దాటి రా వాల్సి ఉండటంతో పిల్లలు ఇంటికి వచ్చేదాకా తల్లిదం డ్రులు భయాందోళన చెందుతున్నారు. కావున అక్క డ తక్షణమే ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నా యకులు సయ్యద్ కాశిం, జంగా దమోదర్ ,లాజర్ ,శ్రీనివాసరావు , బత్తులవెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ళ కు మారి, ఉప్పు తోళ్ళ స్వామి, ఉప్పు శ్రీను ,ఉప్పుపు ల్ల య్య,పాలశ్రీను ,ధాన ,మల్లేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వకార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండల ప రిధిలో చిల్లకల్లు గ్రామం లో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న కా ర్యక్రమాలను వివరిస్తూ ప్రజల సమస్యలను పరిష్క రించే ప్రయత్నం చేశారుఈ సందర్భంగా ఉదయభా ను మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ను ప్రవేశపెట్టిందని, అవి తమకు అందుతున్నా య ని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన బాగుం దంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని.అలాగే క రోనా కష్టకాలంలో కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు ప్రజలందరికీ అందించిందని, అలాగే నా దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడే స్వ యంగా వారు ముందే అధికారులతో మాట్లాడి పరి ష్కరించడం జరుగుతుందని తెలియజేశారు,ఈ కా ర్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు ముత్తినేని విజ య్ శేఖర్,గ్రామనాయకులు శ్రీనివాస్ గౌడ్,రావెల వెం కటే శ్వరరావు,కరిసే ఎండిఓ జయచంద్ర గాంధీ,వివిధ గ్రా మాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన


సంపాదకీయం

మంగళవారం 14, జూన్ 2022

## విద్యావ్యవస్థకు ఒక షాక్ ట్రీట్‌మెంట్

ఆంధ్రప్రదేశ్‌లో పదవ తరగతిలో ఉత్తీర్ణతా శాతం తగ్గిన నేపథ్యంలో రకరకాల చర్చలూ, విమర్శలు వినిపిస్తున్నాయి. నిజానికి గత కొన్నేళ్లుగా పదో తరగతిలో పాస్ కాకపోవడం అనేది అలవాటు లేకుండా పోయింది. పరీక్షల సమయంలో చూసీచూడనట్టుగా పోవడమూ ఒక కారణం. ఈసారి కోవిడ్ మహమ్మారితో పాటు కొంత కఠినంగా వ్యవహరించడం వల్ల కూడా ఫలితాలు తగ్గాయి. దీనివల్ల కొంపలేమీ మునగవు. సప్లిమెంటరీ ఉండనే ఉంది. అయితే ఫలితాల వాపెంతో, బలుపెంతో తెలుసుకొని, విద్యార్థులనూ, మొత్తంగా విద్యా వ్యవస్థనూ మున్ముందు దిద్దుకోవడానికి ఈ ఫలితాలు చక్కగా ఉపకరిస్తాయి.తెలుగు రాష్ట్రాల్లో ఎస్ఎస్‌సీ ఫలితాలు అంటేనే చిట్టీలు రాసి పాస్ కావడం. విద్యా శాఖ అధికారులూ, కలెక్టర్లూ తమ జిల్లాలో తక్కువ మంది పాస్ అయితే ఎక్కడ తమకు చెడ్డ పేరు వస్తుందోనని బోగస్ ఎగ్జామ్స్ నిర్వహించే వారు. కానీ ఈసారి ఎగ్జామ్స్ చాలా కఠినంగా నిర్వహించ డంతో అసలైన పరిస్థితి ఏమిటో బయటపడింది. గత 20, 30 ఏళ్ల నుంచీ విద్యా వ్యవస్థలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడింది. కలెక్లర్లు, అధికార్లు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు టార్గెట్లు నిర్దేశించే పరిస్థితుల్లో పరీక్షలు రాసే సమయంలోనే కొంత మెతక ధోరణిని విద్యార్థుల పట్ల ప్రదర్శించడం ఉండేది.పరీక్షా పేపర్లు దిద్దే సమయంలో కూడా ఆయా కేంద్రాల్లోని అధిపతులు టీచర్లను ప్రభావితం చేస్తారు. "బార్డర్‌లో ఉన్న విద్యార్థులను రెండు మూడు మార్కుల కోసం వారిని ఫెయిల్ చేయకండి... పాస్ చేయండి" వంటి ఒత్తిళ్లు ఉండేవి. పార్ట్ -ఏ, పార్ట్ -బీలో రెండు మూడు మార్కులు కలిపేవారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఈసారి పరీక్షల సమయంలో కొందరు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అరెస్టు అయ్యారు. దీని ప్రభావం వారిపై పడింది. అరెస్టు కావడం అవమానకరంగా భావించి వారంతా పరీక్షల నిర్వహణలో కాపీ జరుగకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ఇక రెండోది... కోవిడ్ అంశం కూడా చెప్పుకోవాలి. కోవిడ్ సమయంలో విద్యార్థుల పనితీరును అంచనా వేయడానికి వీల్లేకపోవడం, విద్యార్థుల్లో ఉదాసీనత పెరగడంతో సీరియస్‌గా చదువు సాగలేదు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులు మరిచిపోయారు. ప్రధానంగా 8, 9 తరగతుల విద్యార్థులు ఎక్కువ ప్రభావిత మయ్యారు. దీంతో పదో తరగతి ఫలితాలు తగ్గాయి. దీర్ఘకాలంలో ఈ పరిణామం మంచి ఫలితాలు ఇస్తుంది. ఇలాంటి అవసరమైన షాక్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనివల్ల విద్యార్థులు, టీచర్లలో సీరియస్‌నెస్ పెరుగుతుంది. కోవిడ్ వల్ల సరిగా చదవలేక పోయినందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. నెలరోజులు రెసిడెన్షియల్ తరహాలో సెలవుల సమయంలోనూ పిల్లలకు ప్రత్యేకంగా తరగతులు నిర్వహిస్తోంది. దీంతో త్వరలో నిర్వహించనున్న స్రప్లిమెంటరీ పరీక్షల అనంతరం ఉత్తీర్ణత శాతం 95 శాతానికి వెళ్తుంది. విద్యార్థులకు ఎలాంటి భారం లేకుండా ఉండటానికి సప్లిమెంటరీ పరీక్షల ఫీజులను కూడా ప్రభుత్వం రద్దు చేయడం మంచి పరిణామం.పదవ తరగతిలో ఉత్తీర్ణతను రాజకీయ కోణంలో చూడవద్దు. దానిని విద్యాశాఖ అధికారులకు వదిలిపెట్టాలి. ఏపీలో విద్యా శాఖ అధికారులు కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నారు. 'నాడు-నేడు' 'జగన్ విద్యా కానుక' సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇస్తున్న మద్దతుతో అధికారులు కొనసా గిస్తున్నారు. విద్యా వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ బ్రహ్మండగా ముందుకు వెళ్తోంది. ఏ రాజకీయ పార్టీ కూడా దీనిని రాజకీయ కోణంలో చూడవద్దు. అలా చేస్తే విద్యా వ్యవస్థకు నష్టం చేసిన వారవుతారు.పదో తరగతి ఫలితాలు తగ్గడంలో తప్పు కేవలం పిల్లలదే కాదు... అది ప్రాథమ్యాలని బట్టి వరుసగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం, మేధావులది. టీవీ సీరియళ్ల మీదా, దేవుని పూజల మీదా, అలంకారాల మీదా జీవితం పారేసుకున్న తల్లులూబీ నాలుగురాళ్ల సంపాదన మీదా, మందు మీదా, స్నేహాలూ, బాతఖానీల మీదాజీవితం పరిచేసుకున్న తండ్రులూబీ పీఆర్సీలూ, అదనపు సంపాదనలూ, సొంత బాదర బందీలూ, బాధ్యతలేని తనాలతో టీచర్లూబీ పనికి రాని, అర్థం లేని, కాలానికి నిలబడలేని, ఆకర్షణ లేని పాఠ్యపుస్తకాలూ, టీచర్ల శిక్షణలతో ప్రభుత్వాలూబీ సినిమాల గురించీ, దేవుళ్ల గురించీ, మతం గురించీ, దమ్మిడీ పనికిరాని సమాచారం గురించీ ప్రచారం చేస్తూ... సమీప పాఠశాలల్లోని పిల్లలతో ఎన్నడూ మాట్లాడని మేధావులూ... అందరూ బాధ్యత వహించాలి! ఇంజినీరింగ్ చదివే విదార్థికి కూడా ఒక వాక్యం ఇంగ్లిష్‌లోనో లేదా కనీసం మాతృభాషలోనైనా తప్పులేకుండా రాయలేని దుఃస్థితిలో ఉన్న పరిస్థితి మనది. చదువు విలువని సమర్థ వంతంగా నూరి పోయడంలో విఫలమైన సమాజం మనది. కేవలం చదువుకుంటేనే జీవితం అద్భుతంగా ఉంటుందని నచ్చ జెప్పడంలో విఫలమైన వ్యవస్థ మనది. చదువులో మార్పు గురించో, పుస్తకాలలోని పాఠాల గురించో, సిలబస్ గురించో, చదువుచెప్పే టీచర్ల గురించో చర్చించుకోవడం కూడా రాజకీ యమైపోయిన పరిస్థితుల్లో బతుకుతున్నందుకు ముందు మనం సిగ్గుపడదాం. మార్పు గురించి మాట్లాడితే బూతులు మాత్రమే బదులిచ్చే సంస్కృతిని చూసి చచ్చిపోదాం!

# భావ ప్రధాన ప్రక్రియ 'ఠుమ్రీ'



ఠుమ్రీ గాన శైలిలో 'భావప్రదర్శన' అతి ముఖ్యాంశం. అందుకే అది అభినయ ప్రధానమైన అష్టపదిలో ప్రధానంగా కనిపిస్తుంది. ఠుమ్రీల అభినయంలో 'రాగవిస్తారం' ఎక్కువగా కనిపించదు. రాగంలో నగిషీలకూ ప్రయత్నించదు. సాహిత్యంలోని భావానికే ప్రాధాన్యమిస్తుంది. ఠుమ్రీల అభినయంలో రాగతాళాల విన్యాసాల కంటే భావానికే ప్రాధాన్యం. నిజానికి నృత్యంలో భావాభినయానికి వాహకమే ఠుమ్రీ. అయితే క్రమంగా అది నృత్యపరిధిలో తగ్గి సంగీత పరిధిలో స్వతంత్రత పొందింది.శృంగార నాయికా నాయకుల మధ్య ఎన్ని అనుభవాలను, భావాలను, మానసిక స్థితులను చిత్రించడానికి ఆస్కారం ఉన్నదో అన్నింటినీ జయదేవుడు గీత గోవిందంలో ?ఛ్చిరట్ట చేసేశాడు. ఆ తర్వాత అభినయ ప్రధానమైన రచనా ప్రక్రియలను ఎవరు చేపట్టినా గీత గోవిందం ప్రభావం నుంచి తప్పించుకోలేకపోయారు. నాయక లక్షణాలు, నాయికా లక్షణాలు, రససిద్ధాంతం మొదలైన వాటన్నింటికీ లక్ష్యప్రబంధంగా జయదేవుడు గీతగోవిందాన్ని సృష్టించాడు. సంగీతం, సాహిత్యం, అభినయం అనే మూడు కళల సంగమ ప్రక్రియగా ఆయన అష్టపదిని సృష్టించాడు. దక్షిణాన క్షేత్రయ్య పదాలకి, అనేక ఇతర వాగ్గేయకారుల పదాలకి మాదిరిగానే ఉత్తరాన ఠుమ్రీలకి కూడా ముడి పదార్థమంతా గీతగోవిందం నుంచే లభించింది. కొన్ని ఠుమ్రీలు రాధాకృష్ణుల ప్రేమను, శృంగారాన్ని వస్తువుగా గ్రహిస్తే మరికొన్ని రాధాకృష్ణుల పేర్లు లేకుండా సాధారణ నాయికా నాయకుల లౌకిక శృంగారాన్నే స్వీకరించాయి. ఖ్యాల్‌లో విలంబితలయకు, ద్రుతలయకు వేర్వేరు రచనలు (బందిష్‌లు) -బడా ఖ్యాల్, ఛోటా ఖ్యాల్‌లు- ఉన్నట్లు ఠుమ్రీకి రెండు బందిష్‌లు ఉండవు. కాని, ప్రతి ఠుమ్రీలోనూ చివర నడక వేగవంతమవుతుంది. మధ్య లయ నుంచి ద్రుతలయకు మారుతుంది. ఠుమ్రీకి విలంబిత గతి ఉండదు. ఠుమ్రీలో స్వర విన్యాసాలకు సంబంధించిన స్వేచ్ఛ చాలా ఉంటుంది. అటువంటి విన్యాసాలకు అవకాశమిచ్చే రాగాలను మాత్రమే ఠుమ్రీలకు స్వీకరిస్తారు. పీలూ, కాఫీ, ఖమాజ్, పహాడీ, తిలంగ్, దేశ్, జింఝూటీ, శివరంజని, భైరవి వంటి శృంగార రసప్రధాన రాగాలనే స్వీకరిస్తారు. వీటిని ఠుమ్రీఅంగ్ రాగా లంటారు. ఈ రాగాలను శాస్త్రోక్తంగా పాడకుండా సందర్భోచితంగా, భావానుగుణంగా అన్యస్వ రాలను కూడా ఉపయోగిస్తూ పాడతారు. అప్పుడు అవి మిశ్రపీలూ, మిశ్రకాఫీ, మిశ్రఖమాజ్ అవుతాయి.

ఠుమ్రీకి స్వీకరించిన రాగాన్ని పూర్తిగా మథించిన తర్వాత చివరలో దానిని రాగమాలికగా కూడా మార్చుకోవచ్చు. అలా మార్చినప్పుడు గాయకుని, గాయకురాలి, లేదా నర్తకి ప్రతిభనిబట్టి ?ఝుటచ్చగా దాని పరిధిని ఎంతగానైనా విస్తరించుకోవచ్చు. అందుకే ఠుమ్రీకి అవధులు లేవు. ఠుమ్రీలో సద్యః స్ఫురణతో అన్యరాగ స్వరాలతో విన్యాసాలు చేసినా మళ్ళీ వెనక్కి చిటజీజజ్ఞీ?ఛజూ రాగంలోకి తిరిగి వస్తారు. అన్యరాగాలను స్పృశించినప్పుడు ఠుమ్రీకి కొత్త అందాలు వస్తాయి. హిందూస్థానీ సంగీత రచనల్లో ఖ్యాల్‌కు సమానమైన స్థానం ఠుమ్రీకి ఉన్నది. ధ్రుపద్, ఖ్యాల్‌నుంచి సుగమ సంగీత రచనల వరకు అన్నింటి లక్షణాలను ఠుమ్రీ మేళవించు కున్నది. ధ్రుపద్‌తో దానికి గల చుట్టరికం వల్ల 'హోరీ' ఏర్పడింది. ధ్రుపద్-ధమ్మార్ సంప్ర దాయంలో 'హోరీ'ని (హోలీగీతం) 14మాత్రల ధమ్మార్ తాళంలో పఖావజ్ పక్క వాద్యంతో ఘనంగా గానం చేస్తే, దాన్ని ఠుమ్రీలో 14 మాత్రల దీప్ చాందీ తాళంలో తబ్లా పక్క వాద్యంతో లలితంగా గానం చేస్తారు. దీన్ని 'హోరీ ఠుమ్రీ' అంటారు.ఖ్యాల్‌తో చుట్టరికంవల్ల కొన్ని ఠుమ్రీలని శుద్ధరాగాలలో (అన్యరాగ స్వరాలను స్పృశించకుండా) గానం చేస్తారు. అప్పుడది ఇంచుమించు ఖ్యాల్‌లాగానే ఉంటుంది. వీటికి- ఖ్యాల్ బందిష్‌లకు ఉపయోగించే- ఏక్ తాల్, ఝంప్ తాల్ ఉపయోగిస్తారు. ఖ్యాల్‌లో మాదిరిగా మధ్య మధ్య చిన్న చిన్న తానాలు కూడా గానం చేస్తారు. ఇవి కాక, ఉత్తర ప్రదేశ్ లలిత సంగీత రచనలైన చైతీ, సావన్, కజరీ, హోలీ, ఝూలన్ వంటి వాటి లక్షణాలను కూడా ఠుమ్రీ మేళవించుకుంటుంది. ఇన్ని లక్షణాలతో ఠుమ్రీ రూపుదిద్దుకు న్నది 19వ శతాబ్దంలోనే. 17వ శతాబ్ది ద్వితీయార్థం నాటికే ఠుమ్రీ అనేది ఉన్నప్పటికీ దాని స్వరూపం ఎలా ఉండేదో మనకు తెలియదు.ఠుమ్రీకి ఉండే వైవిధ్యం, గానంలో దానికి ఉండే స్వేచ్ఛ ఎలాంటిదంటే-ఖ్యాల్ గాయ కులు దాన్ని శాస్త్రీయంగా పాడతారు. కరీంఖాన్, హీరాబాయ్ బరోడేకర్, ఫయ్యాజ్ ఖాన్, బడే గులాం అలీఖాన్, భీమ్‌సేన్ జోషీ, నజాకత్ అలీ, సలామత్ అలీ సోదరులు అలా పాడేవారు. బడే గులాం అలీ తమ్ముడు బర్కత్ అలీఖాన్-ఖ్యాల్ శైలిలో కాకుండా పూర్తి ఠుమ్రీశైలిలోనే సాహిత్యం అర్థమయ్యేట్లు పాడేవాడు.ఖ్యాల్ ఉస్తాదుల ప్రవేశానికి ముందు- బహిరంగ వేదికలపై కాకుండా వృత్తి రీత్యా 'కోఠా'లలో రసికులను రంజింపజేసే స్త్రీలు ఠుమ్రీలను గానం చేసేవారు. తర్వాత క్రమంగా వారు కూడా గానసభా మందిరాల్లో ఠుమ్రీ కచేరీలు చేయడం మొదలుపెట్టారు. ఇటు వంటి వారిలో గొప్పపేరు తెచ్చుకొని పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు పొందిన వారు సిద్ధేశ్వరీదేవి, బేగం అఖ్తర్, రసూలన్ బాయ్, బడీమోతీబాయ్, గిరిజాదేవి. అసలు ఠుమ్రీ అనేది నృత్యానికి ఉద్దేశించిన ప్రక్రియ అంటూ రాజాస్థానాలలో ప్రదర్శనలు ఇచ్చిన వారు బిందాదీన్ మహరాజ్, కాల్కామహరాజ్, అచ్చన్ మహారాజ్, లచ్చూ మహారాజ్, శంభూ మహారాజ్ సోదరులు.ఠుమ్రీ-వైష్ణవ భక్తి తత్వంవైష్ణవ భక్తి సంప్రదాయం, రాధాకృష్ణ ప్రేమతత్వం, మధుర భక్తి-ఇవి ఠుమ్రీకి మూలాలు. హరిదాస్, సూరదాస్, మీరాబాయ్, వల్లభాచార్య, చైతన్య మహాప్రభు, విద్యాపతి మొద లైనవారి భక్తితత్వం నుంచి, వారి భజన్, కీర్తన్ రచనల నుంచి, వారి గాన శైలి నుంచి, నర్తనం నుంచి ఠుమ్రీ పుట్టిందనుకోవచ్చు. బెంగాల్, బీహార్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలలో వైష్ణవం ప్రచారమయింది 17, 18 శతాబ్దాలలో. కాని, ఇప్పుడు మనం వింటున్న ఠుమ్రీకి ఒక స్పష్టమైన ఆకృతి లభించింది 19వ శతాబ్దంలోనే. ముఖ్యంగా అవధ్ (అయోధ్య)ను పాలించిన నవాబ్ వజీద్ అలీషా దీనికి రూపకల్పన చేశాడు, ప్రోత్సహించాడు.రాజాస్థానాల్లో గానం చేసే ఉస్తాద్‌లు గానం కోసం, కథక్ గురువులు నృత్యం కోసం ఠుమ్రీలు సృష్టించారు. 'కదర్ పియా', 'లలన్ పియా', 'దరస్ పియా', 'సనత్' వంటి కలం పేర్లతో ఉస్తాదులు ఠుమ్రీలు సృష్టించారు. ఆగ్రా ఘరానా మహాగాయకుడు ఫయ్యాజ్ ఖాన్ 'ప్రేమ్ పియా' ముద్రతో, పటియాలా ఘరానా మహాగాయకుడు బడే గులాం అలీఖాన్ 'సబ్ రంగ్' ముద్రతో ఠుమ్రీలు రచించి తమ కచేరీలలో గానం చేశారు. ప్రత్యేకంగా కథక్ నృత్యంకోసం ఠుమ్రీలు రచించి, అభినయించిన గొప్ప నాట్యాచార్యులు బిందా దీన్ మహారాజ్, కాల్కా మహారాజ్. కథక్ ఠుమ్రీలు ఎక్కువగా రాధాకృష్ణ శృంగా రానికి సంబంధించినవి. ముస్లిమ్ ఉస్తాదుల ఠుమ్రీలు ఎక్కువగా లౌకిక శృంగారానికి సంబంధించినవి. వారిలో కొందరు రాధాకృష్ణ శృంగారపరంగా కూడా రచించారు. వైష్ణవ భక్తి ఆకర్షణ నుంచి వారు కూడా తప్పించుకోలేకపోయారు. వజీద్ అలీషా వసంతోత్సవం, హోలీ వేడుకలు, రాసలీల వైభవంగా జరిపించేవాడు. ఇంకా పూర్వం అక్బర్ కూడా తన అంతఃపురంలో అటువంటి ఉత్సవాలు జరిపించేవాడు. ఆయన రాణి జోధాబాయ్ రాజ పుత్రస్త్రీ కదా! ఆ సంప్రదాయాన్ని మొగల్ చక్రవర్తులందరూ సామ్రాజ్యం అంతరించేవరకు కొనసాగిస్తూనే వచ్చారు (బహుశా ఔరంగజేబ్ తప్ప). షాజహాన్, మహమ్మద్ షా రంగీలా, బహదూర్ షా గొప్ప సంగీత ప్రియులు, పోషకులు. అసలు చాలామంది ఉస్తాదులు ఇస్లాంలోకి మారిన హిందువులు. సంగీత సమ్రాట్ తాన్‌సేన్ కూడా అలా మారినవాడే. ముస్లిం ప్రభువులు హిందూ రాజ్యాలపై దండయాత్రలు జరిపినప్పుడు ధనకనక వస్తువాహనాలతోపాటు గొప్ప అందగత్తెలైన స్త్రీలను, నర్తకీ నర్తకులను, గాయనీ గాయ కులను కూడా పట్టుకుపోయేవారు. అలావెళ్ళిన కళాకారులు ముస్లిములుగా మారిపోయారు. అయినా పూర్వ సంప్రదాయాల పట్ల వారి మమకారం, అభిమానం పోదు. అందుకే వారి బందిష్‌లలో రాధాకృష్ణ ప్రేమతత్వం కనిపిస్తుంది.

# వెర్రి వేవేల విధాలు

'వెర్రి వెయ్యి విధాలు' అంటారు. 'ఎవడి వెర్రి వాడికి ఆనందం' అంటారు. 'వెర్రి ముదిరిందంటే రోకలి తలకు చుట్టండి అన్నాట్ట' అనే సామెత మనకు తెలియనిది కాదు. వెర్రికి తిక్క, పిచ్చి, రిమ్మ, మతిభ్రంశం, మతిభ్రమణం, చిత్తచాంచల్యం, ఉన్మాదం వంటి పర్యాయపదాలు చాలానే ఉన్నాయి. వెర్రి లేదా పిచ్చికి సంబంధించి తెలుగులోనే కాదు, ప్రపంచంలోని దాదాపు అన్ని భాషల్లోనూ నానుడులు, సామెతలు, జాతీయాలు, పదబంధాలు పుష్కలంగా ఉన్నాయి. కవిత్వంలోనూ, కాల్ప నిక సాహిత్యంలోనూ పిచ్చితనం లేదా వెర్రితనం ప్రస్తావన విరివిగానే కనిపిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా భాషా సాహిత్యాలకూ వెర్రితనానికీ ఉన్న అవినాభావ సంబంధం అలాంటిది మరి! అప్పుడెప్పుడో అమాయకపు సత్తెకాలంలో 'వెర్రి వెయ్యి విధాలు' అని జనాలు వాపోయేవారు గానీ, ఇప్పటి ప్రపంచంలోనైతే కొత్త కొత్త వెర్రితనాలు వెలుగులోకి వస్తూ, వార్తలకెక్కుతూనే ఉన్నాయి. వెర్రి వెయ్యి విధాలు అనే నమ్మకం ప్రబలంగా ఉన్న కాలంలో కొత్తపల్లి సూర్యారావు 'ఉన్మాద సహస్రము వెఱి వెర్రి మీద ఏకంగా సహస్రమే రాసి పారేయాలనే ఆలోచన వెనుక ఎంతటి వెర్రి ఉండి ఉండాలి! ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఒప్పుకుంటూ, 'వేయిపై నొక్కటవదగు వెఱి'వెర్రితనాన్ని బట్టబయలు చేసుకోవడం కంటే, రహస్యంగా ఉంచుకోవడమే మేలు' అన్నాడు గ్రీకు తత్త్వవేత్త హెరాక్లిటస్. రహస్యంగా దాచుకోవడానికి వెర్రితనం ఏమైనా నల్లడబ్బా? వెర్రితనం అన్నాక వెలుతురులా బట్టబయలు కాకుండా ఉంటుందా ఎక్కడైనా? పాపం ఆయన ఎంత వెర్రి మాలోకం కాకపోతే అలా చెబుతాడు? మనం ఎంత మామూలుగా ఉందామనుకున్నా మనకు పిచ్చెక్కించే సందర్భాలు ఎదురవుతాయి.అలాంటివి తట్టుకోలేని పరిస్థితుల్లో ఏమీ చేయలేక మన జుట్టు మనమే పీక్కుంటుంటాం. ఇక వెర్రివాళ్లు పాలకులైతేనా? వాళ్ల ఏలుబడిలోని ప్రజలకు ప్రతిరోజూ పిచ్చెక్కుతూనే ఉంటుంది. చరిత్ర పుటలను తిరగేస్తే, రాజ్యాలను ఏలిన పిచ్చి మారాజులు చాలామందే కనిపిస్తారు. మహా మహా చక్రవర్తులనైనా కాలం గడిచే కొద్దీ ప్రజలు మరచిపోతారు గానీ, పిచ్చి మారాజులను మాత్రం అంత తేలికగా మరచిపోలేరు. ఎన్ని తరాలు గడచినా, వాళ్ల జ్ఞాపకాలు ప్రజల మనసుల్లోంచి తొలగిపోవు. మన దేశ ప్రజలు పాపం ఇప్పటికీ తుగ్లక్‌ను తలచుకుంటూ ఉండటమే ఇందుకు ఉదాహరణ. సాధారణంగా పిచ్చివాళ్లలో పున్నమికీ అమావాస్యకూ పిచ్చి మరింతగా ప్రకోపిస్తుందనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకం. ఇంగ్లిష్‌లో 'లునాసీ' అనే మాట ఈ నమ్మకం నుంచే వచ్చింది. అసలు ఈ లోకమే పిచ్చిదనే నమ్మకం చాలామందిలో ప్రబలంగా ఉంది. అ నమ్మకంతోనే కాబోలు 'ఈ పిచ్చి లోకంలో కేవలం పిచ్చివాళ్లే తెలివైనవాళ్లు' అన్నాడు జపానీస్ దర్శకుడు అకిరా కురసావా. ఈ పిచ్చి ప్రపంచంలో తెలివి కలిగి ఉండటం కూడా ఒక్కోసారి నేరమై కూర్చుంటుంది. 'పిచ్చి ప్రపంచంలో నా తెలివిని క్షమించండి' అంటూ అమెరికన్ కవయిత్రి ఎమిలీ డికిన్సన్ క్షమాపణలు వేడుకుందంటే, ఈ ప్రపంచం ఎంత పిచ్చిదో అర్థమవడం లేదూ! ఎంతటి మేధావికైనా వేపకాయంత వెర్రి ఉంటుందని చాలామంది నమ్మకం. గురివింద గింజ తన నలుపెరుగనట్లే, ఎవరి పిచ్చి వాళ్లకు తెలీదు గానీ, ఎదుటివాళ్లకు మాత్రం అది కొట్టొచ్చినట్లు కనిపిస్తూనే ఉంటుంది. అలవిమాలిన అనురాగాన్ని, మితిమీరిన ఇష్టాన్ని కూడా పిచ్చితోనే పోలుస్తారు. 'ప్రేమా పిచ్చీ ఒకటే' అన్నారు ఆత్రేయ. 'ప్రేమ ఒక తాత్కాలికమైన పిచ్చి. అది పెళ్లితో నయ మవుతుంది' అని అమెరికన్ రచయిత ఆంబ్రోస్ బయెస్ సెలవిచ్చాడు. 'పెళ్లి జరిగితే పిచ్చి కుదురు తుంది. పిచ్చి కుదిరితే పెళ్లి జరుగుతుంది' అనే సామెత మనకు తెలిసినదే కదా! కొందరికి కవిత్వ మంటే పిచ్చి, ఇంకొందరికి సంగీతమంటే పిచ్చి, మరికొందరికి పేకాటంటే పిచ్చి.చాలామందికి సినిమాలంటే పిచ్చి, ఎందరికో డబ్బు పిచ్చి, మరెందరికో పదవి పిచ్చి. యోగ్యతలకు మించిన డబ్బు, అధికారం అప్పనంగా వచ్చిపడ్డాక సాటి మనుషులను చులకనగా చూసే మదాంధత ఒక పిచ్చి. ఇక మూరు?ల చేతిలో అధికారం గురించి చెప్పేదేముంటుంది? అది పిచ్చోడి చేతిలోని రాయి. సమాజంలోని కొత్త కొత్త ధోరణులు మొదలైనప్పుడు చాలామంది వేలంవెర్రిగా వాటిలో పడి కొట్టుకుపోతారు.ఈ సువిశాల ప్రపంచంలో మనుషులకు రకరకాల వెర్రితనాలు మామూలే! కాలం మారే కొద్దీ కొత్త కొత్త వెర్రితనాలు వేలాదిగా వెర్రితలలు వేస్తూనే ఉంటాయి. వెర్రిలోని కొత్త పుంతలకు ఒక తాజా ఉదాహరణ: గుజరాత్‌లోని క్షమా బిందు అనే యువతి తనను తానే వేడుకగా పెళ్లి చేసుకుంది. ఈ పెళ్లిని వ్యతిరేకిస్తూ కొందరు నోరు పారేసుకుంటున్నారు. వాళ్లది మరో వెర్రి. ఏం చేస్తాం? హైటెక్కు టమారాల కాలంలో వెర్రి వేవేల విధాలు అని సరిపెట్టుకోవడం తప్పు!

# ఒకేచోట 5 సంవత్సరాలు దాటిన ఉద్యోగులను బదిలీ చేయాలి

## స్పందన రీఓపెన్ అర్జీలు పెండింగ్ వెంటనే పరిష్కరించాలి



మచిలీపట్నం జూన్ 13 ప్రజాపాలన :ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఒకేచోట 5 సంవత్సరాలు దాటిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల స్పందననిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్యేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు క్షుణంగా చదవాలన్నారు. వివిధ శాఖలలో ఒకేచోట 5 సంవత్సరాలు దాటిన ఉద్యోగులజాబితాలు ఖాళీలతో సహా సమగ్ర సమాచారంతో పాటు వివిధ శాఖలలో జిల్లా కలెక్టర్ అధికార పరిధిలో గల బదిలీలకు సంబంధించిన ప్రతిపాదనలు ఈ నెల 14వ తేదీ సాయంత్రంలోగా సమర్పించాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల జిల్లా అధికారులు వారి అధికార పరిధిలో జరిగే బదిలీలు నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి రీఓపెన్ కేసులు గత రెండు నెలలుగా లేనప్పటికీ ఈరోజు 24 గం.లోపుపరిష్కరించాల్సినవి పది వరకు వచ్చాయని, వాటిని వెరిఫై చేసి పరిష్కరించాలన్నారు. ఈ విధంగా వచ్చే వారం పెండింగ్ ఉండకూడదని అన్నారు. వివిధ శాఖల ద్వారా వచ్చిన స్పందన అర్జీలు అసంపూర్తిగా పరిష్కరించినవి తిరిగి రీఓపెన్ అవుతున్నాయని ఈ విధంగా వచ్చే వారం నుండి రీఓపెన్ అర్జీలు లేకుండా చూడాలని అన్నారు. రీఓపెన్ కావడానికి కారణాలు విశ్లేషించినట్లు కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇచ్చిన ఎండార్స్మెంట్నే పైస్థాయి అధికారి కూడా ఎండారెవెంట్ చేయడం, ఎండార్స్మెంట్లు సరిగా అప్లోడ్ చేయక ఆన్లైన్లో సరిగా కనపడకపోవడం, తప్పు ఎండార్మెంట్ ఇవ్వడం, అసంపూర్తి ఎండార్స్మెంట్ ఇవ్వడం రీఓపెనక్కు కారణాలని కలెక్టర్ వివరించారు. ఈ తప్పులు తిరిగి పునరావృతం కాకూడదని కలెక్టర్ ఆదేశించారు. స్పందనలో వచ్చే అర్జీలతో పాటు సచివాలయాల ద్వారా, మీసేవ ద్వారా వచ్చే అర్జీలు కూడా నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. సచివాలయాల వారిగా అమ్మఒడి లబ్దిదారుల ఈకేవైసీ అప్లోడ్ చేయాలని డిఇఓ, జడ్పీ సిఇఓకు కలెక్టర్ఆదేశించారు.

మలేరియా జాగ్రత్తలపై పోస్టర్ విడుదలః-

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా డయేరియా నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు.

దివ్యాంగుల సంక్షేమశాఖ ద్వారా ముగ్గురికి నియామకపత్రాలు :-

జిల్లా దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ నిర్వహించిన స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్లో ఎంపికైనముగ్గురికి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లోషేక్ ఎంజి.షరీఫు హెల్త్ అసిస్టెంట్, చోడబర్తిన నాగమణికి మెటర్నటీ అసిస్టెంట్ మరియు చాపల ఫణికుమార్ కుసిద్దార్ధ మెడికల్ కాలేజ్లో ల్యాబ్ అటెండెంట్గా నియామక పత్రాలు అందజేశారు. వీరి ముగ్గురుని ఆర్థోపెడికల్హ్యాండీక్యాప్ కోటాలో నియమించారు.

స్పందన అర్జీలుః

గన్నవరం మండలం బి.బి.గూడెం గ్రామానికి చెందిన అంధుడు చిక్కవరపు నాగరాజు దివ్యాంగుల సంక్షేమశాఖ ద్వారా చిరువ్యాపారం నిమిత్తం రుణం మంజూరు చేయాలని, ఆర్టిసి రాయితీ బస్పాస్ ఇప్పించాలని కోరుతూస్పందనలో కలెక్టర్ కు అర్జీ సమర్పించగా, అర్జీ పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సంక్షేమశాఖఏడీని ఆదేశించారు. కంకిపాడు మండలం కోలవెన్ను గ్రామానికి చెందిన రైతులు తుమ్మల జగదీష్ తదితరులు స్పందనలో కలెక్టర్ ను కలసి తమ గ్రామంలో రబీలో 1001 రకం ధాన్యం సాగుచేశామని, ఈ-క్రాప్ కూడా నమోదు చేశామని, కాని కొంత మందికి ధాన్యం డబ్బులు జమ కాలేదని అర్జీ దాఖలు చేయగా, వెరిఫై చేయాని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ఆధికారులను కలెక్టర్ ఆదేశించారు. బావులపాడు గ్రామంలో సర్వే నెం.64/1ఎ నందు 15 సెంట్ల ఇళ్ల స్థలం ఆక్రమించి భవనం నిర్మిస్తున్నారనికావున ఆక్రమించిన స్థలం తిరిగి ఇప్పించవలసిందిగా అర్జీదారు అడపా ఈశ్వరీకుమార్ స్పందనలో అర్జీ దాఖలుచేశారు. ఈ నమావేశంలో డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీఓ ఐ.కిషోర్, జడ్పి సిఇఓ పిఎస్.సూర్యప్రకాష్, డ్వామా పీడీజివి.సూర్యనారాయణ, డిఎంఅండ్ హెచ్ డా.జి.గీతాబాయి, డిఇఓ తహెరా సుల్తానా, డిఎస్ఓ పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నేతలను గృహనిర్భందాలు చేసి కట్టడి చేయడం దుర్మార్గం: మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను పోలీసులు గృహ ని ర్బంధంలో ఉంచారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించినం దుకు వైసీపీ పార్టీ వారు తనను గృహ నిర్బంధంలో ఉంచారని తీవ్రంగా మండిపడ్డారు ప్రభుత్వ వైఫల్యా లను కలెక్టరేట్ ఎదుట వెంకాయమ్మప్రశ్నించడంతప్పా అన్నారు. బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రభు త్వం అని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఇదేనా? ప్రశ్నించిన వారిపై దాడులు,కేసులు, అమానుషాలు ఏ మిటి ఈ అరాచకం? అని వాపోయారురానున్న రోజు లలో ఇదే బడుగు,బలహీన,అణగారిన వర్గాలు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాయి. మిమ్మల్ని గద్దె దింపుతాయి అని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సంద ర్భంగా హెచ్చరించారు.

## జీలుగు విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 13 ప్రజా పాలన ప్రతినిధి మండ ల పరిధిలో రాఘవాపురం గ్రామంలోని రైతు భరోసా కేం ద్రం వద్ద ప్రభుత్వం నుండి రాయితీ పై వచ్చిన జీలుగు మరియు పిల్లిపెసర విత్తనాలను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ,వైస్ ఎంపిపిలు ,ఎంపిటిసిలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పా ల్గొన్నారు

## ఉన్నత చదువులు చదివే వారికి ప్రోత్సాహం



పెనుగంచిప్రోలు జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధి: అని గండ్లపాడు గ్రామానికి చెందిన కేతం.శ్రీకాంత్ కు ఉన్న త చదువులకు ఉపయోగపడేలా 55000/-రూపా యల విలువగల కంప్యూటర్ ల్యాప్టాప్ ను అనిగం డ్ల పాడు గ్రామం ఎంపీటీసీ పొందూరు. విజయలక్ష్మి చే తుల మీదగా బహూకరించిన అనిగండ్లపాడు గ్రామ యువ నాయకులు పొందూరు సుధాకర్ ఈ కార్యక్ర మంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పొందూ రు. శ్రీనివాసరావు, కేతం.నరసింహారావు, కేతం.వెం కటరమణ, దిడ్డి.కాళహస్తి పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలి: గోగులమూడి రాజు డిమాండ్

కంకిపాడు,ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలని పీవీ రావు మాల మహానాడు కృష్ణా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గోగులమూడి రాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మాలమహానాడు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసి దళిత గిరిజన ప్రజలను విద్య ఆర్థిక సామాజిక రంగాల్లో అణచివేసే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ఏవైతే సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ కార్పొరేషన్ నిధులు అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాలతో పాటు భూమి కొనుగోలు పథకం అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన ఇలాంటి మరెన్నో పథకాలను దళిత గిరిజన ప్రజానీకానికి దూరం చేశారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పైయర్ధ రామకృష్ణ. సరిహద్దు అంతోని.బేతాళ అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ గవర్నెన్స్ కు కేంద్ర బిందువు సచివాలయ వ్యవస్థ: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ పాత్ర అమోఘమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 24 వ డివిజన్ - 88 వ వార్డు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. స్థానిక వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ కుక్కల అనిత, పార్టీ శ్రేణులతో కలిసి ఇస్మాయిల్ వీధి, ఢిల్లీ కోటమ్మవీధి, బొడ్డు సుందరమ్మ వీధి, కంభంపాటి మోజస్ వీధి, ఇందుపల్లి జయరాజ్ వీధి, కొడాలి ఇస్రాయిల్ వీధి, జిల్లా రాములు వీధి, చిలకా ప్రసాద్ వీధి, ముంగరాల మోషయ్య వీధులలో ఎమ్మెల్యే పర్యటించారు. దాదాపు 415 గడపలను సందర్శించారు. ప్రజలకు అందించిన సంక్షేమంపై ఆరా తీస్తున్నప్పుడు వారి నుంచి వస్తున్న అపూర్వ స్పందన వెలకట్టలేమన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల అమలు విషయంలో వాలంటీర్లు అండగా నిలుస్తున్నారని లబ్ధిదారులు చెప్పడం ఆనందంగా ఉందన్నారు. డివిజన్ లో గత ఏడాది కాలంలో రూ. కోటి 34 లక్షల 55 వేల సంక్షేమాన్ని అందించామంటే కేవలం వాలంటీర్ల వ్యవస్థ ద్వారానే సాధ్యపడిందన్నారు. మరోవైపు గిరిపురంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే గిరిపురం, కస్తూరిభాయిపేటలలో పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాజు, ఏఈ రామకృష్ణ, నాయకులు కుక్కల రమేష్, బొంగరాల భాస్కర్, బద్దేటి ఇస్సాక్, కొమ్ము చంటి, రామిరెడ్డి, ఐ.టి.ప్రసాద్, కె.సతీష్, క్రాంతి, సులోచనరావు, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆచంట సునీత హౌస్ అరెస్ట్



జగ్గయ్యపేట జూన్ 13 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక తెదేపా నాయకులు ఆచంట సునీతను పోలీసులు గృహ నిర్బంధం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూఅధికార వైసీపీపై ఆచంట సునీత ఆగ్రహం వ్యక్తం చేసారు. జగన్ పాలనను విమర్శిస్తే దాడులు చేస్తారా? దళిత మహిళ వెంకాయమ్మ పై కొద్దిరోజుల క్రితం దాడి చేసిన వైసీపీ వర్గీయులు,తాజాగా ఆమె కుమారుడిపై దాడి చేయడాన్ని ఆచంట సునీత తీ వ్రంగా ఖండించారు. ఒక దళిత మహిళపై దాడులు కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ఇది పోలీసుల వైఫల్యం కాదా? అని ఆ మె అన్నారు. కొందరు పోలీసు అధికారుల సహకారం తో ఈ తరహా ఘటనలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఒక దళిత మహిళపై దాడులు కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తు న్నారని ఆమె ప్ర శ్నించారు. ఇది పోలీసుల వైఫల్యం కాదా? అని ఆమె ప్రశ్నించారు.

## అర్ధరాత్రి 1 గంటకు పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి



కారంపూడి...జూన్13... ప్రజాపాలన... ప్రతినిధి. :మండలం లో నీ ఒప్పిచెర్ల గ్రామ శివారులో సమీప పొలాల్లో అదే గ్రామానికి చెందిన 11మంది పేకాట ఆడుతున్న నిందితులను ఎస్ ఐ మరియు సిబ్బంది మెరుపు దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి సుమారు 64200వేల రూపాయలు, స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కారంపుడి ఎస్ఐ వి బాలకృష్ణ తెలిపారు.

## టిడ్కో ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ పట్టాలను జగన్ చేతుల మీదుగా అందజేస్తాం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 13: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినమైన డిసెంబర్ 21 నాటికి పూర్తి స్థాయి మౌలిక వసతులతో నిర్మాణం పూర్తి చేసుకున్న టిడ్కో ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ పట్టాలను ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియజేశారు. గుడివాడ పురపాలక సంఘం కార్యాలయంలో రిజిస్ట్రేషన్ మరియు పురపాలక సంఘ అధికారులతో ఎమ్మెల్యే కొడాలి నాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మీడియాతో మాట్లాడుతూ శరవేగంగా టిడ్కో ఫ్లాట్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని,50కోట్లతో మౌలిక వసతుల ఏర్పాట్లు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. 15వ తేదీ నుండి సంబంధిత సచివాలయల పరిధిలో లబ్ధిదారులకు ముందస్తు సమాచారం ఇచ్చి క్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరుగుతుందని ఎమ్మెల్యే నాని చెప్పారు. టిడ్కో రుణాల పై ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని భవిష్యత్తులో వాటిని రద్దు చేసే అవకాశం ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఫ్లాట్ల లబ్ధిదారులందరు నిశ్చింతగా ఉండవచ్చని చిన్న కొరత లేకుండా అన్ని రకాల మౌలిక నిర్మించిన ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ పత్రాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆయన జన్మదినం రోజున పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, సబ్ రిజిస్టర్ బాలు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శీను తదితరులు పాల్గొన్నారు.

## పాల కేంద్ర సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల ఉత్పత్తి దారులలైన మహిళలకు ఉచితంగా పది లీటర్ల పాలక్యానులు అందజేత



వినుకొండ జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): పాల కేంద్ర సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఈ కార్యక్రమంలో ఉచితంగా పాల క్యాన్లు అందజేత. వినుకొండ విష్ణుకుండి నగర్ నందు గల చిరుమామిళ్ల. కోటేశ్వరరావు, పాల కేంద్రం నందు ఈరోజు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ హెరిటేజ్ మేనేజర్ చింతా. శ్రీనివాసరావు, గ్రేటర్ వినుకొండ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అలా. శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి. హనుమంతరావు, పాల్గొని గడిచిన 365 రోజుల పాటు క్రమం తప్పకుండా పాలు పోసిన బండారు. చంద్రశేఖర్, రైతును మరియు 365 రోజుల పాటు ఎక్కువ పాలు పోసిన పేరం. వెంకటేశ్వర్ రెడ్డి , కాలవ. శ్రీనివాస రావు, వీరిని ఘనంగా సత్కరించారు అనంతరం పాల ఉత్పత్తి దారులలైన మహిళలకు ఉచితంగా పది లీటర్ల పాల క్యాను లు అందజేశారు. హెరిటేజ్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి ఆహ్లాదకరమైన ప్రోత్సాహకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాలకేంద్రం నిర్వాహకుడు చిరుమామిళ్ళ. కోటేశ్వరరావును ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ వినుకొండ రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు

## ప్రత్యేక చీఫ్ సెక్రటరీ ఇంధనశాఖ కె.విజయానంద్‌ను సన్మానించిన విద్యుత్ సంఘ నాయకులు



విజయవాడ ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రత్యేక చీఫ్ సెక్రటరీ గా ఇంధనశాఖకు ఇటీవల నూతనంగా భాధ్యతలు చేపట్టిన కె.విజయానంద్ ను ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయానంద్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ కుంచాల కోటయ్య ,రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె అప్పారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి నరసింహ మూర్తి, యుఎస్ వి రవి కుమార్, సిపిడిసిఎల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జి రంగారావు ఈపిడిసిఎల్ ప్రెసిడెంట్ కె సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో జరుగుతున్న అభివృద్ధిని పురందేశ్వరి అడ్డుకుంటున్నారు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 13: గుడివాడలో జరుగుతున్న అభివృద్ధిని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో పురందేశ్వరి అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే కొడాలి నాని మండిపడ్డారు. అన్న ఎన్టీఆర్ రెండుసార్లు ప్రాతినిధ్యం వహించిన గుడివాడలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గుడివాడ పురపాలక సంఘం కార్యాలయంలో ఎమ్మెల్యే కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వల్లభనేని బాలశౌరిల కృషితో గుడివాడ ప్రజల సుదీర్ఘ సమస్య అయినా రైల్వే గెట్లపై ఫ్లైఓవర్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. కేవలం పది మంది వ్యాపారుల ప్రయోజనాల కోసం లక్షలాది మంది కి ఉపయోగపడే రైల్వే బ్రిడ్జిల నిర్మాణాన్ని అడ్డుకోవడం దారుణమని, ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకుంటే తీవ్రపరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం ఆగిపోతే గుడివాడ మీదుగా వెళ్లే రైళ్ళను అడ్డుకుంటామని,పురందేశ్వరి పిచ్చి ప్రయత్నాలు మానుకోవాలని ఎమ్మెల్యే నాని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల పాల్గొన్నారు.

## మహాన్యాసఏకాదశ రుద్రాభిషేకం వేదికపై భాను మాస్టర్‌కి మహాదావకాశం



చీరాల, జూన్ 13, ప్రజాపాలన : బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ జిల్లా అకడమిక్ సమన్వయకర్త, జిల్లా నేషనల్ గ్రీన్ మాస్టర్ ట్రైనర్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జాతీయ స్థాయిలో పలు ప్రశంసాపత్రాలు, అవార్డులు పొందిన, చీరాల ఉపాధ్యాయులు పవని. భాను చంద్ర మూర్తి(భాను మాస్టర్)కి, జన్మదిన సందర్భంగా, అత్యంత అరుదైన అదృష్టం, గౌరవం దక్కాయి. చీరాల సత్యసాయి మండలి ఆధ్వర్యంలో ట్రస్టు వారు, శ్రీ సత్యసాయిశతజయంతి ఉత్సవాలలో భాగంగా, నిర్వహిస్తున్న మహాన్యాసఏకాదశ రుద్రాభిషేకం వేదికపై, ఉపా ధ్యాయులు భానుచంద్రమూర్తి జన్మదిన వేడుకలు జరిగాయి. వేదపండితులు, వేలాది మంది సత్యసాయి భక్తుల సమక్షంలో, వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ, మహా శివుని ఆశీస్సులతో, రుద్రాభిషేకం జరిగిన వేదికపై, ఉత్తమ ఉపాధ్యాయులు భాను చంద్ర మూర్తిచే జన్మదిన వేడుక కేక్‌ను కట్ చేయించారు. ఇంతటి మహాదావకాశం లభించటం, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఉద్వేగభరితంగా భాను మాస్టారు పేర్కొన్నారు. సత్యసాయి సేవా ట్రస్ట్ వారికి, ఈ సందర్భంగా భాను మాస్టారు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకతను వెలికి తీయటమే లక్ష్యం: రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, రామకృష్ణ లు




చీరాల, జూన్ 13, ప్రజాపాలన : విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యంగా, వేసవి సెలవులు ఉపయోగకరం గా ఉండేలా, వివిధ రకాల పోటీలలో శిక్షణ అందజేస్తున్నామని,రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్ష, కార్యదర్శులు దోగుపర్తి వెంకటసురేష్, పోలు దాసు రామకృష్ణ లు స్పష్టం చేశారు.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఆంధ్రప్రదేశ్ చెస్ అకాడమి ల సంయుక్త ఆధ్వర్యంలో, లాయిస్ ఇంటీరియర్స్ అండ్ డిజైనర్స్, ఒంగోలు వారి ఆర్థిక సహకారంతో,10 రోజుల చదరంగం సమ్మర్ శిక్షణ తరగతులు, ప్రారంభించారు. దోగుపర్తి వెంకట సురేష్ మాట్లాడుతూ,చదరంగంలో ఆటను నేర్చుకొన్న వారికి జీవితములో కష్ట, సుఖాలు, చదువులో ఆలోచనశక్తి పెంపొందించు కొనగలుగు తారన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి. వెంకటసురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, ఆనాల ఉదయ భాస్కర్, ఆంజనేయులు,పాటిపర్తి సందీప్, విద్యార్థి, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డా.చదలవాడ



నరసరావుపేట. జూన్ 13. (ప్రజాపాలన ప్రతినిధి):రొంపిచర్ల మండలంలో అలవాల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పర్యటించారు.గ్రామానికి విచ్చేసిన ఆయనకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఆ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త కంచర్ల నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు.పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబ సభ్యులకు చంద్రన్న స్ఫూర్తితో అరవిందన్న ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదే విధంగా ఆ గ్రామంలో వైసిపి నాయకులు దాడిలో గాయపడిన ఏసురాజును పరామర్శించారు.ఏసురాజు పై దాడి చేసిన వారిని శిక్షించి,న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,పులిమి రామిరెడ్డి,టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి,టీడీపీ నాయకులు బాషా,గంటా హనుమా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పామర్రులో వైయస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కింద పంటల బీమా పంపిణీ



మచిలీపట్నం కలెక్టరేట్ జూన్ 13 ప్రజాపాలన :ఖరీఫ్ 2021 సీజన్లో అకాల వర్షాలు, తుఫాన్లతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వైయస్ఆర్ఉచిత పంటల బీమా పథకం కింద పంటల బీమా పరిహారం అందజేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాచెప్పారు.ఈ నెల 14వ తేదీ పామర్రు మార్కెట్ యార్డు ఆవరణలో ఉదయం 11 గం.లకు జిల్లాస్థాయికార్యక్రమం నిర్వహించి, కృష్ణాజిల్లాలో ఖరీఫ్ 2021 సంబంధించి పంటల బీమా 13,321 మంది రైతులకురూ.50.71 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేయనున్నట్లు తెలిపారు.పామర్రుశాసనసభ్యులు కైలే అనీల్ కుమార్ అధ్యక్షత వహించే ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.లబ్దిదారుల జాబితాలను ఇప్పటికే ఆర్బీకే కేంద్రాలలో ప్రదర్శించారని ఆయన చెప్పారు. ఈ నెల14న మంగళవారం అనంతపూర్ జిల్లాలోని సి.కె.పల్లి గ్రామంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీమా సొమ్మును రైతులకు అందజేస్తారన్నారు.జిల్లాలో ఖరీఫ్లో సాగు చేసిన వరి, అరటి, పసుపు, మిర్చి మొదలైన పంటలకు బీమా క్లైమ్ విడుదల చేస్తారన్నారు. పంట రుణాలు పొందేటప్పుడు ప్రీమియం రూపంలో గతంలో రూ.800 నుంచి రూ1000వరకు రైతులు చెల్లించాల్సి వచ్చేది. ఎలాంటి ప్రీమియం కట్టనవసరం లేకుండా ప్రతి రైతు ప్రతి ఎకరంఈ–క్రాప్లో నమోదు చేసుకొన్న రైతులందరికీ ఈ బీమా మొత్తం వర్తిస్తుందన్నారు.

## ఈపూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఎత్తివేతను నిలుపుదల చేయాలి :సి ఐ టి యు పల్నాడు జిల్లా అధ్యక్షులు కే.హనుమంత్ రెడ్డి



వినుకొండ జూన్ 13 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మైన ఈపూరు లో కేంద్ర ప్రభుత్వం (ఐ సి డి ఎస్) ను 2002 సంవత్సరంలో ప్రారంభించగా ప్రస్తుతం ఈపూరు బొల్లాపల్లి మండలాల్లో 133 సెంటర్లలో 9420 మందికి పోషకాహారం అందిస్తున్న ఈపూరు (ఐ సి డి ఎస్) ప్రాజెక్టును ఎత్తివేత దిశగా చర్యలు చేపట్టాని. సి ఐ టి యు పల్నాడు జిల్లా అధ్యక్షులు కే .హనుమంత్ రెడ్డి ,తీవ్రంగా ఖండించారు బొల్లాపల్లి మండలం లో ఉన్న 83 అంగన్వాడి సెంటర్స్ ను వినుకొండ ప్రాజెక్టు లో కలపాలని ఈపూరు (ఐ సి డి ఎస్) సిడిపిఓ పల్నాడు జిల్లా పి డి లు ప్రయత్నించటం దారుణాతి దారుణం మనీ స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాకు తెలియకుండా ఈపూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్టును ఎందుకు ఎత్తి వేయాలని ప్రయత్నిస్తున్నారు. అని ఐసిడిఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ను ఇన్చార్జి మంత్రికి లెటర్స్ వ్రాయటం అభినందనీయం గతంలో పల్నాడు జిల్లా ఏప్రిల్ 4. 2022 లో ఏర్పాటుచేసిన సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బొల్లాపల్లి మండలాన్ని గురజాల రెవిన్యూ డివిజనల్లో కలిపితే ఊరుకోం ఆందోళన చేస్తాం కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేస్తామని ప్రకటించి ఉన్నారు. కావున ఈపూరు ప్రాజెక్టును ఎత్తివేస్తే స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మరియు ఇతర రాజకీయ పార్టీలు వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు మద్దతు తీసుకుని పోరాటం చేస్తాం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అయినా జోక్యం చేసుకొని ఈపూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఎత్తివేత ను నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## మాలమహానాడు అధ్యక్షుడుగా రాజశేఖర్ నియామకం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి : తూర్పు గోదావరి జిల్లా జూన్ 13 గోకవరం లో స్థానిక దేవి చౌక్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్టేట్ అధ్యక్షులు బేతాళ సరోజ శరత్ ఆదేశాల మేరకు జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు మట్టాడి రమణ, వరసాల గుబ్బరాజు, నియోజకవర్గ ఇంచార్జ్ నక్క రామరాజు, చేతుల మీదగా తంటికొండ గ్రామానికి చెందిన కంచుమర్తి రాజశేఖర్ కు సోమవారం మాలమహానాడు మండల అధ్యక్షుడిగా నియామకం చేస్తూ.. పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మట్టాడి రమణ మాట్లాడుతూ.. ఎప్పుడు ఎటువంటి సమస్యలు ఎదురైనా అందరికీ అందుబాటులో ఉంటూ కమ్యూనిటీ సమస్యలను పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి కుల పెద్దలు ఈది అశోక్ ,కొండ శ్రీను మట్టపర్తి ఆనంద్, లక్క రామరాజు ఇజ్జిన కిరణ్, జక్కల కన్నబాబు,

## మాల, మాదిగ, రెల్లీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్ చేసిన టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్



తూర్పుగోదావరి జిల్లా గోకవరం జూలై 13: గోకవరం మండలం గుమ్మల్ల దొడ్డి స్వగృహంలో మీడియాతో మాట్లాడిన రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్ని కులాలను అన్యాయం చేసిన ఘనత ఆయనకే చెందుతుంది అని ముఖ్యంగా అనగారిన వర్గాలు అయినటువంటి మాల, మాదిగ, రెల్లీ, కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపించారని యువతకు ఉద్యోగాలు లేక కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందక మూడు సంవత్సరాలుగా మొండిచేయి చూపిస్తున్నారని రాష్ట్రంలో దళిత యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది. గెలిచిన తర్వాత ఈ ముఖ్యమంత్రికి అంబేద్కర్ గుర్తుకు రావటం లేదని ఎద్దేవా చేశారు. ఈరోజు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రతి కలెక్టరేట్ వద్ద కార్పొరేషన్ నిధులు కేటాయించాలని నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ విభాగాల్లో పనిచేస్తున్న అన్ని హోదాల్లో ఉన్న వారందరూ తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

## జిల్లాలో ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించాలి: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్ లో స్పందన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ప్రభుత్వం విధించిన గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలన్నారు. జిల్లాఅధికారులు గురువారం తప్పకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు పంపిణీ చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభ%శీ% అవుతున్న%శీ%దున రైతులకు వ్యవసాయ రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఎల్.డి.ఎం ను ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని నిరోధించడానికి ఏ.సి.బి యాప్ నెం.14400 ను కార్యాలయాల వద్ద కనబడే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ రకాల సమస్యల పై117 అర్జీలు వచ్చినట్ల కలెక్టర్ చెప్పారు. ముందుగా బాపట్ల కలెక్టరేట్ లో ఆధునిక రించిన స్పందన హాల్ ను జిల్లా కలెక్టర్ స్పందనలో అర్జీ ఇవ్వడానికి వచ్చిన పిట్టల వాని పాలెం మండలం పోతన కట్ట వారి పాలెం గ్రామానికి చెందిన ఇకోరి కృష్ణ కుమారితో ప్రారంభించారు. కృష్ణ కుమారి పోతన కట్ట వారి పాలెం గ్రామంలో జెడ్.పి.రోడ్డు నుండి నివాసం గృహాలకు వెళ్ళే రోడ్డు లో ఉన్న ఆక్రమణలు తొలగించవలసిందిగా కోరుచు అర్జీ ఇవ్వడము జరిగింది.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లారెవెన్యూ అధికారి పి.రోజా,సి.పి.ఓ భరత్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డ్రా.యాస్మిన్, డి.ఎస్.ఓ విలీమ్స్, పౌర సరఫరా ల శాఖ జిల్లా మేనేజర్ శివరామ ప్రసాద్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశు సంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్యశాఖ జె.డి సురేష్,. డి.పి.ఆర్.ఓ ఐ.పి.ఆర్.బాపట్ల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సింప్లిసిటీ తన స్పెషాలిటీ



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: తేదీ:బాపట్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్ విధి నిర్వహణలో, పనితీరులో కొనసాగిస్తున్న ప్రత్యేక శైలి పలువురి ప్రశంసలు పొందు కుంటుంది. కలెక్టర్ హోదాలో సాంప్రదాయ చీర కట్టు వస్త్ర ధారణ , మాటతీరు, ప్రజా సంబంధాల నిర్వహణ శైలి ఎంతో మంది మెప్పును పొందుతున్నారు.తాజాగా సోమవారంస్పందన హాలును ప్రారంభోత్సవం. సమస్య చెప్పుకునేందుకు వచ్చిన సాధారణ మహిళతో ప్రారంభింపచేసి తన ప్రత్యేకతను చాటుకున్నారు.జిల్లా పాలనాధికారిణిగా జిల్లా పేదలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని, అంతకుమించి మహిళల సమస్యల పట్ల చిత్తశుద్ధితో స్పందిస్తానని. ఇటువంటి కలెక్టర్. బాపట్ల జిల్లాకు రావటం ఎంతో గర్వకారణంగా ఉందని ప్రజలందరూ అనుకుంటున్నారు.

## నటుడు ఆర్ మాధవన్‌తో వ్యక్తిత్వ వికాసంపై మాస్టర్ క్లాస్‌ను నిర్వహించిన లీడ్




గుంటూరుప్రజాపాలన ప్రతినిధి : భారతదేశంలోని చిన్న పట్టణాలకు చెందిన విద్యార్థులకు వినూత్నమైన అనుభవాలు, అవగాహన, అభ్యాసాన్ని తీసుకురావాలనే తమ ప్రయత్నంలో భాగంగా భారతదేశపు అగ్రగామి పాఠశాల ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ ఎక్స్‌క్లూజివ్ మాస్టర్ క్లాస్ సిరీస్‌ను వ్యక్తిత్వ వికాసంపై సుప్రసిద్ధ నటుడు, దర్శకుడు ఆర్ మాధవన్‌తో నిర్వహించినట్లు వెల్లడించింది. భారతదేశంలో 400కు పైగా పట్టణాలు, నగరాల్లోని లీడ్ పవర్డ్ స్కూల్స్ విద్యార్థుల కోసం ట్యూటర్, మార్గదర్శిగా ఆర్ మాధవన్ మారారు. ఆయన తన జీవితంలో చోటు చేసుకున్న కొన్ని కీలక పరిణామాలను గురించి వెల్లడించడంతో పాటుగా ప్రదర్శన నైపుణ్యాలు, శారీరక భాష, సామాజిక మర్యాద సహా వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కళ, శాస్త్రపు అంతరాల్లోకి తీసుకువెళ్లారు.

## ఆర్టీసి ఉద్యోగుల దర్నా



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి :తూర్పు గోదావరి జిల్లా జూన్ 13 ఆర్టీసి ఉద్యోగుల కు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివర్స్ పీఆర్సీ లో ఉద్యోగులకు తీవ్ర నష్టం జరిగిన కారణంగా రాష్ట్ర ఆర్టీసి జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు గోకవరం డిపో లో భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి పైడిమళ్ళ లక్ష్మణ రావు మాట్లాడుతూ, పీఆర్సీ పై ఇచ్చిన 113,114 జీ వో లు రద్దు చేయాలని, పిట్ మెంట్ లో తగ్గిన 1.6 శాతాన్ని పెంచాలని, డి. ఎ లో తగ్గిన 1.6శాతాన్ని పెంచాలని,అక్రమ బదిలీలను ఆపాలని, జేఏసీ ఇచ్చిన 45 డిమాండ్లను నెరవేర్చాలని,పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ప్రగడ ప్రసాద్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు మేడా మురళి, అజాద్, పడాల బంగారం,హారేష్,సురేష్, నిర్మల కుమారి,క్రాంతి,శివాజీ,ఉమాశంకర్,చిరంజీవి మరియు ఆఫీసు సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో,అనాధాశ్రమంలో అల్పాహారం పంపిణీ



చీరాల, జూన్ 13, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అనునిత్యం చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, కోటయ్య అనాధ వృద్ధాశ్రమములోని 80మంది వృద్ధులకు, 20 మంది చిన్నారులకు, కీ. శే. దోగుపర్తి కుసుమాంబ జన్మదినం సందర్భంగా, స్వర్గీయ కుసుమాంబ జ్ఞాపకార్ధం, ఆశ్రమంలో వృద్ధులు, చిన్నా రులకు అల్పాహారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, జి.వై.ప్రసాద్, వంగర పూర్ణచంద్రరావు, దోగుపర్తి ఉమామహేశ్వరరావు, రాము, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# కంచె చేను మేస్తే ఎలా?

## తెలుగు యువత అధ్యక్షులు గుండా శివ ఎద్దేవా

గోకవరం ప్రజాపాలన ప్రతినిధి తూర్పుగోదావరి జిల్లా గోకవరం జూన్ 13 :పచ్చని పంట పొలాలకు రక్షణగా మనం కంచె కట్టుకొని పంటను కాపాడుకుంటాము.. అలాగే ప్రజల మాన, ప్రాణ, ఆస్తి రక్షణకై, ప్రజల శ్రేయస్సుకై ప్రజాప్రతినిధులను ఎన్నుకుని పరిపాలన అంతా వారి చేతికి అప్పజెబుతాము. పచ్చని పంట పొలాలకు కంచె రక్షణ అయితే.. సమాజానికి ప్రజాప్రతినిధులే రక్షణగా నిలవాలి, ప్రజా ఆస్తులను కాపాడాలి. కానీ గోకవరం మండలం లో ప్రజల ఆస్తులు స్వార్ధపరులు చేతిలో బందీ అయినాయి. ముఖ్యంగా గోకవరం గ్రామంలో నడిబొడ్డున ఉన్నటువంటి కొన్ని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ బందీలదొడ్డి స్థలాన్ని కబ్జా చేసిన సంఘటన ప్రజలలో భయాందోళనలకు గురి చేస్తోంది. తండ్రి స్థానంలో ఉండి కాపాడవలసిన నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిదే.. ఈ అక్రమ పనులకు పూనుకున్నాడని తెలుసుకున్న జనాలు ఇలాంటి వ్యక్తికా మనం ఓటు వేసి గెలిపించుకున్నామని చాలా సిగ్గుతో తలదించు కుంటున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు గోకవరం మండల యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్ తెలిపారు.గోకవరం ప్రజలు నాయకులు అందరూ కలిసి ఈ స్థలాన్ని గతంలో కాపాడుకున్నారు. మరి ఇప్పుడు అధికారం మారినప్పుడు ఏమైంది.. ప్రభుత్వ భూమి ప్రైవేటు భూమి ఎలా అయ్యిందని ప్రజలు నిలదీస్తున్నారు. కొంత మంది ప్రజలు అయితే రాష్ట్రంలో ఉన్న పెద్ద వ్యక్తి మీద అభిమానంతో ఓటేస్తే, ఈ నాయకుడు ప్రజా ప్రతినిధిగా మా పరువు తీస్తున్నాడు అని, మరొకసారి ఇతనికి ఓటు వేసే ప్రసక్తే లేదని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా వరకు అసహనం వ్యక్తం చేస్తున్నారని గుండా. శివప్రసాద్ తెలిపారు.గోకవరం ప్రజలు ఇప్పటికైనా గమనించవలసిన విషయం ఏమిటంటే ఇలాంటి వ్యక్తికి మరలా మనం అధికారం ఇచ్చామంటే .. గుడిని బడిని, మన యొక్క ఇంటిని కూడా రికార్డులు మార్చి అమ్మేస్తారని.. పార్టీలు



వేరైనాచివరకు నష్టపోయేది ప్రజలేనని ఇది గమనించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు గుండా. శివ ప్రసాద్ తెలిపారు.

# 'లైగర్' టీమ్ ఎందుకు సైలెన్స్ గా వుంది?




టాలీవుడ్ లో ఇప్పుడు ప్రతీ హీరో ప్రతీ స్టార్ పాన్ ఇండియా మూవీస్ చేస్తున్నారు. ఇప్పటికే చాలా సినిమాలు షూటింగ్ చివరి దశకు వస్తుండగా మరి కొన్ని మూవీస్ సెట్స్ పై వున్నాయి. మరి కొన్ని త్వరలో సెట్స్ పైకి వెళ్లడానికి రెడీ అవుతున్నాయి. కొన్ని రిలీజ్ కు డేట్ ని కూడా ప్రకటించేశాయి.ఇటీవల టాలీవుడ్ తో పాటు కన్నడ నుంచి విడుదలైన పాన్ ఇండియా మూవీస్ బ్లాక్ బస్టర్ హిట్ లుగా నిలవడం వరల్డ్ వైడ్ గా రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడంతో త్వరలో థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతున్న సినిమాలపై అంచనాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి.ఈ క్రమంలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన 'లైగర్' మూవీపై తాజాగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. విజయ్ దేవరకొండ నటిస్తున్న ఈ మూవీకి పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించారు. పూరి చార్మీలతో కలసి బాలీవుడ్ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్ అత్యంత భారీ స్థాయిలో నిర్మించిన మూవీ ఇది. స్లమ్ ఏరియాలో వుండే ఛాయ్ వాలా ఎలా బాక్సింగ్ ఛాంపియన్ అయ్యాడన్న ఆసక్తికర కథ కథనాలతో ఈ మూవీని పూరి జగన్నాథ్ తెరకెక్కించారు.వరల్డ్ ఫేమస్ బాక్సర్ మైక్ టైసన్ కీలక అతిథి పాత్రలో నటించిన ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ఆగ్ లగాదేంగే..' అంటూ టీజర్ లో విజయ్ దేవరకొండ చెప్పిన డైలాగ్ లు.. అతనిపై చిత్రీకరించిన యాక్షన్ ఘట్టాలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. విజయ్ తో పాటు ఈ మూవీపై పూరి జగన్నాథ్ కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. కరన్ జోహార్ ఈ ప్రాజెక్ట్ కి యాడ్ కావడంతో ఈ సినిమాకు పాన్ ఇండియా వైడ్ గా క్రేజ్ ఏర్పడింది.దీంతో ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో ఐదు భాషల్లో ఈ ఏడాది ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. డేట్ ప్రకటించి సైలెంట్ అయిపోయింది చిత్ర బృందం. ఎందుకు టీమ్ మౌనంగా వుంటోంది? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలంటే దాదాపు 90 రోజుల ముందుగానే ప్రమోషన్స్ ని ప్లాన్ చేసుకోవాలి. అయితే ఇప్పటి వరకు టీమ్ రిలీజ్ చేసిన కంటెంట్ ఆ స్థాయి బజ్ ని మాత్రం క్రియేట్ చేయలేకపోయింది. రిలీజ్ చేసిన కంటెంట్ కూడా ఆ రేంజ్ లో లేదు.మరి 'లైగర్' టీమ్ ఎందుకు సైలెంట్ గా వుంటోంది? అన్నది మాత్రం ఎవరికీ అంతుచిక్కడం లేదు. అయితే ఇన్ సైడ్ టాక్ మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా వుంది. 'లైగర్' మూవీ థియేటర్లలని దద్దరిల్లేలా చేయడం ఖాయమని సినిమాలో అంద స్టఫ్ వుందని ఇంత వరకు ఆ స్టఫ్ ని విడుదల చేయలేదని ట్రైలర్ రిలీజ్ తో ఈ మూవీపై మరింత హైప్ క్రియేట్ కావడం ఖాయమని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా శ్రీ విష్ణు "భళా తందనాన"




శ్రీ విష్ణు హీరోగా చైతన్య దంతులూరి దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ భళా తందనాన. వారాహి చలన చిత్రం బ్యానర్ పై ఈ చిత్రాన్ని రజనీ కొర్రపాటి నిర్మించడం జరిగింది. థియేటర్ల లో విడుదల అయిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులని ఆకట్టుకోలేక పోయింది. అయితే ఇప్పుడు ఈ చిత్రం బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అవుతోంది.ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా వచ్చే ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రసారం కానుంది. ఈ చిత్రం లో శ్రీ విష్ణు సరసన హీరోయిన్ గా కేథరిన్ థెరిస్సా హీరోయిన్ గా నటించగా, రామ చంద్ర రాజు కీలక పాత్రలో నటించడం జరిగింది. ఈ చిత్రం బుల్లితెర పై ఎలాంటి రెస్పాన్స్ ను దక్కించుకుంటుందో చూడాలి.

# రెండు శాఖల్లో అదరగొడుతున్న స్టార్ హీరో!



చాలా మంది స్టార్ హీరోలు దర్శకులుగానూ రాణించాలని ప్రయత్నాలు చేశారు. అప్పట్లో స్వర్గీయ తారక రామారావు సూపర్ స్టార్ కృష్ణ హీరోగానూ దర్శకుడిగానూ రెండు శాఖల్లోనూ సక్సెస్ అయ్యారు. తమదైన మార్కుని సృష్టించిన ప్రశంసల్ని సొంతం చేసుకున్నారు. ఇదే తరహాలో రెండు శాఖల్లోనూ తమ సత్తా చాటుకోవాలని కొంత మంది స్టార్స్ ప్రయత్నాలు చేయాలని అనుకున్నారు. కొంత మంది ఇప్పటికే చేసి ఫ్లాప్ అయ్యారు. కానీ ఓ హీరో మాత్రం రెండు శాఖల్లోనూ హీరోగా దర్శకుడిగా వండర్స్ క్రియేట్ చేస్తున్నాడు.తెలుగులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ డైరెక్టర్ గా చేసిన తొలి ప్రయత్నం 'జానీ'. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అత్యంత భారీ స్థాయిలో పవన్ నటించి డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఆశించిన విషయాన్ని అందించకపోగా పవన్ కు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఆ తరువాత పవన్ మరోసారి డైరెక్షన్ జోలికి వెళ్లలేదు. వెళ్లాలని అనుకోవడం లేదు. ఇక డైరెక్షన్ డిపార్ట్ మెంట్ నుంచి హీరోలుగా మారిన రవితేజ నేచురల్ స్టార్ నాని వంటి హీరోలు డైరెక్షన్ వైపు అడుగులు వేయడానికి ఇష్టపడటం లేదు.కెరీర్ చివరి దశలో డైరెక్షన్ సైడ్ వెళతామని అంటున్నారు. ఇదిలా వుంటే మలయాళ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ మాత్రం హీరోగా వరుస హిట్ లని సొంతం చేసుకుంటూనే దర్శకుడిగా కూడా తన సత్తా చాటుకుంటున్నారు. చాలా కాలంగా దర్శకుడిగా ప్రయత్నాలు చేసిన హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ అనేక అవాంతరాల తరువాత 'లూసీఫర్' మూవీతో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చి తొలి ప్రయత్నంలోనే బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకున్నారు.ఇందులో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ హీరోగా నటించారు. 30 కోట్లతో నిర్మించిన ఈ మూవీ 175 కోట్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురిచేసింది. ఇప్పుడు ఇదే మూవీని మెగాస్టార్ చిరంజీవితో తెలుగులో రీమేక్ చేస్తున్న విషయం తెలిసిందే. మోహన్ రాజా ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. ఇదిలా వుంటే ఈ మూవీతో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్ ఇటీవల మోహన్ లాల్ తో చేసిన 'బ్రో డాడీ' కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మలయాళ ఇండస్ట్రీలో ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమారన్ హాట్ టాపిక్ గా మారిపోయారు. ప్రస్తుతం పాన్ ఇండియా వైడ్ గా ఐదు భాషల్లో 'టైసన్' మూవీని చేస్తున్నారు. డైరెక్షన్ చేస్తూనే ఇందులో హీరోగా ఐఏఎస్ ఆఫీసర్ గా నటిస్తున్నారు పృథ్వీరాజ్. ఇతర స్టార్ డైరెక్టర్ల సినిమాల్లో నటిస్తూనే దర్శకుడిగా తన ప్రయాణాన్ని సాగిస్తున్నారు.త్వరలో మోహన్ లాల్ తో 'లూసీఫర్' సీక్వెల్ ని 'ఎల్ ఎస్ : ఎంపూరన్' పేరుతో తెరపైకి తీసుకురాబోతున్నాడు. ఇలా రెండు శాఖల్లోనూ వి.యవంతంగా తన సత్తా చాటుకుంటూ ముందుకు సాగుతూ పలువురు హీరోలకు రోల్ మోడల్ గా నిలుస్తున్నాడు. తెలుగులో ప్రభాస్ నటిస్తున్న 'సలార్'లో ఓ కీలక పాత్రలో పృథ్వీరాజ్ నటిస్తున్న విషయం తెలిసిందే.

# స్మాల్ మూవీస్ ప్లాన్ చేస్తున్న స్టార్ ప్రొడ్యూసర్!

టాలీవుడ్ మేకర్స్ తో పాటు స్టార్స్ లో .. స్టార్ ప్రొడ్యూసర్ లలో కరోనా భారీ మార్పులు తీసుకొచ్చింది. గతంలో ఒకటి అర సినిమాలు మాత్రమే చేసే స్టార్ హీరోలు ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ షాక్ ఇస్తున్నారు. స్టార్ ప్రొడ్యూసర్స్ కూడా ఇదే తరహాలో వరుసగా సినిమాలు చేస్తున్నారు. కొంత మంది స్టార్ ప్రొడ్యూసర్స్ భారీ సినిమాలు చేస్తూనే మినిమమ్ బడ్జెట్ సినిమాలు.. స్మాల్ హీరోల మూవీస్ చేస్తున్నారు. బిగ్ స్టార్స్ మూవీస్ కి టైమ్ పడుతుండటంతో యంగ్ హీరోలతో సినిమాలకు రెడీ అయిపోతున్నారు.ఇప్పటికే సితార ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ ఓ పక్క బిగ్ స్టార్స్ తో సినిమాలు చేస్తూనే స్మాల్ హీరోలతోనూ సినిమాలు చేస్తోంది. ఇదే ఫార్ములాని ఫాలో అవుతూ గత కొంత కాలంగా యువీ క్రియేషన్స్ స్మాల్ హీరోలకు స్మాల్ మూవీస్ కి అండగా నిలుస్తూ విభిన్నమైన కమర్షియల్ మూవీస్ ని అందిస్తోంది. ఇప్పటి వరకు స్టార్ హీరోలతో మాత్రమే సినిమాలు నిర్మిస్తూ వస్తున్న స్టార్ ప్రొడక్షన్ కంపనీ మైత్రీ మూవీమేకర్స్ కూడా తాజాగా యంగ్ హీరోలతో సినిమాలకు రెడీ అయిపోయింది.కిరణ్ అబ్బవరం హీరోగా రెండు కోట్లకు మించిన బడ్జెట్ తో ఓ చిన్న సినిమాని నిర్మిస్తోంది. ఈ మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో వుంది. ఇదిలా వుంటే తాజాగా మరో భారీ నిర్మాత చిన్ని సినిమాలని నిర్మించడం మొదలు పెట్టారు.ఆయనే పాన్ ఇండియా చిత్రాల ప్రొడ్యూసర్ డీవీవీ దానయ్య. ఇటీవల మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ లతో రాజమౌళి డైరెక్షన్ లో దానయ్య ట్రిపుల్ ఆర్మూవీని నిర్మించిన విషయం తెలిసిందే.ఈ మూవీ తరువాత దానయ్య బిగ్ స్టార్స్ తో భారీ సినిమాలు చేస్తూనే స్మాల్ మూవీస్ కి రెడీ అయిపోతున్నారు. ఓ స్టార్ డైరెక్టర్ తో కలిసి మీడియం రేంజ్ స్మాల్ మూవీస్ కి శ్రీకారం చుడుతున్నారు. ఓ పక్క నత నతయుడిని హీరోగా పరిచయం చేసే పనుల్లో బిజీగా వున్న ఆయన బిగ్ మూవీస్ తో పాటు బ్యాక్ టు బ్యాక్ మీడియం రేంజ్ స్మాల్ మూవీస్ ని కూడా నిర్మించబోతున్నారు. యంగ్ టాలెంట్ కి సపోర్ట్ గా నిలబోతున్నారు.ఇప్పటికే ఇద్దరు యంగ్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తున్నారు. డీజే టిల్లు మూవీతో సూపర్ హిట్ ని సొంతం చేసుకున్న సిద్దూ జొన్నలగడ్డతో ఓ మూవీని ఇప్పటికే పట్టాలెక్కించారు. మరో యంగ్ హీరో నవీన్ పొలిశెట్టితోనూ మరో మూవీకి శ్రీకారం చుట్టారు. త్వరలో మరి కొంత మంది మినిమమ్ రేంజ్ హీరోలతో సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఇలా భారీ చిత్రాలతో పాటు స్టార్ ప్రొడ్యూసర్స్ మినిమమ్ గ్యారెంటీ సినిమాలకు శ్రీకారం చుడుతుండటం టాలీవుడ్ లో శుభ పరిణామమని అంటున్నారు.



# ట్రాక్ లోకి వచ్చేసిన మెగా మేనల్లుడు




మెగా మేనల్లుడిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్. అనదైన మార్కు సినిమాలతో హీరోగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్నారు. స్టార్ డమ్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్న సాయి ధరమ్ తేజ్ గత ఏడాది నటించిన చిత్రం 'రిపబ్లిక్'. దేవా కట్టా డైరెక్ట్ చేసిన ఈ మూవీ అక్టోబర్ 1న ప్రేక్షకుల ముంద కొచ్చింది. అయితే ఈ మూవీ రిలీజ్ కి ముందు సెప్టెంబర్ లో హీరో సాయి ధరమ్ తేజ్ ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. బైక్ పై వెళుతూ గచ్చిబౌలి ప్రాంతంలో ప్రమాదానికి గురయ్యారు.ఆ షాకులో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన సాయి ధరమ్ తేజ్ ప్రత్యేక చికిత్స పొందారు. నెలరోజుల పాటు హాస్పటల్ లోనే వున్న ఆయన ఆ తరువాత కొన్ని నెలల పాటు విశ్రాంతి తీసుకుంటూ ఇంటికే పరిమితమయ్యారు. ప్రమాదం నుంచి కోలుకున్న సాయి ధరమ్ తేజ్ తన 15వ చిత్రాన్ని ప్రారంభించేశాడు. కార్తీక్ దండు దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ మూవీని బీవీఎస్ ఎన్ ప్రసాద్ తో కలిసి స్టార్ డైరెక్టర్ సుకుమార్ నిర్మిస్తున్నారు.మిస్టిక్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ మూవీ ఇప్పటి వరకు జరిగిన షూటింగ్ తో 30 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. కేవలం 25 రోజుల్లోనే ఈ మూవీ 30 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకోవడం విశేషం.రెట్టించిన ఉత్సాహంతో వున్న హీరో సాయి తేజ్ వీలైనంత శర వేగంగా ఈ మూవీ షూటింగ్ ని పూర్తి చేయాలని భావిస్తున్నారట. ఇందు కోసం టీమ్ తో కలిసి పక్కా ప్రణాళికతో ఉందుకు సాగుతున్నట్టుగా తెలుస్తోంది. తాజాగా సోమవారం చిత్ర బృందం ఆన్ లొకేషన్ కు చెందిన ఓ ఫొటోని షేర్ చేసింది.డార్క్ చీకట్లో వెన్నెల వెలుతురు మధ్య షూట్ చేస్తున్న దృశ్యాలకు సంబంధించిన తాజా పిక్ సినిమా మూడ్ ని తెలియజేస్తోంది. ఈ ఫొటోతో సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తించే ప్రయత్నం చేశారు మేకర్స్. యంగ్ డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ మిస్టికల్ థ్రిల్లర్ కు ఇప్పటి వరకు టైటిల్ ని ఫైనల్ చేయలేదు. %ాణు%15 అనే వర్కింగ్ టైటిల్ తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. స్టార్ ప్రొడ్యూసర్ బీవీఎస్ ఎన్ ప్రసాద్ తో కలిసి స్టార్ డైరెక్టర్ సుకుమార్ .. సుకుమార్ రైటింగ్స్ పై నిర్మిస్తున్నారు.షామ్ దత్ సైనుద్దీన్ ఫొటోగ్రఫీని అందిస్తున్నారు. ఈ మూవీ ప్రకటించిన రోజే విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ అందరిలోనూ అంచనాల్ని పెంచేసింది. అంతే కాకుండా హీరో సాయి ధరమ్ తేజ్ తొలిసారి థ్రిల్లర్ జోనర్ మూవీని చేస్తుండటం సుకుమార్ వంటి దర్శకుడు నిర్మాతగా వ్యవహరిస్తుండటం కూడా ఈ ప్రాజెక్ట్ పై అంచనాల్ని పెంచేస్తోంది. 'భీమ్లానాయక్' ఫేమ్ సంయుక్త మీనన్ ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది.

# సెన్సేషన్ క్రియేట్ చేసిన స్క్విడ్ గేమ్ కి సీక్వెల్ కన్ఫర్మ్!




గత సంవత్సరం, నెట్‌ఫ్లిక్స్ యొక్క అత్యంత ప్రజాదరణ పొందిన సిరీస్, స్క్విడ్ గేమ్. ఈ సీరీస్ వరల్డ్ వైడ్ గా ఎంతో క్రేజ్ ను సొంతం చేసుకుంది. సౌత్ కొరియన్ సర్వైవల్ డ్రామా సిరీస్ మళ్లీ వార్తల్లోకి వచ్చింది. స్క్విడ్ గేమ్ సీజన్ కి సీక్వెల్ పై మరో క్లారిటీ వచ్చింది.స్క్విడ్ గేమ్ 2 రాబోతోందని షో రచయిత మరియు దర్శకుడు అయిన హ్వాంగ్ డాంగ్ హ్యూక్ అధికారికంగా ప్రకటించారు. అతను స్క్విడ్ గేమ్ అభిమానులకు ఒక గమనికను కూడా వ్రాసాడు మరియు సీజన్ 1 నుండి అనేక పాత్రలు తిరిగి రావడాన్ని సూచించాడు. రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభమవుతుంది మరియు ఈ సంవత్సరం చివర్లో నెట్‌ఫ్లిక్స్‌లో చాలా ప్రజాదరణ పొందిన సిరీస్ తిరిగి వస్తుందని భావిస్తున్నారు.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com